# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
ఆదివారం 14, మే 2023 | 16 పేజీలు







## బీజేపీ మతోన్మాద చర్యలకు కర్ణాటక ఫలితాలు చెంప పెట్టు

ప్రలోభాలకు లొంగకుండా బీజేపీకి తగిన బుద్ధి చెప్పిన ప్రజలు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని




# నకిలీ విత్తనాల నియంత్రణకు చర్యలేవీ?

**ఖమ్మం వ్యవసాయం, ప్రభాతవార్త**


వానాకాలం సీజన్ సమీపిస్తుండడంతో మళ్లీ ఈసారి కూడా నకిలీ పత్తి విత్తనాల జోరు కనిపిస్తుంది. దళారులు ముందు చూపుతో రహస్యంగా నకిలీ పత్తి విత్తనాలను రైతులకు అంట గట్టేందుకు ప్రణాళిక చేస్తున్నారు. ప్రతి ఏటా జిల్లాలో సీజన్‌కు ముందు నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం, కేసులు నమోదు చేయడం పరిపాటిగానే మారుతుంది.

ఇప్పటికే రైతులు వేసవి దుక్కులు, సేంద్రీయ ఎరువుల తరలింపు పనుల్లో నిమగ్నమయ్యారు. నెల రోజుల్లో రైతులు విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేసే అవకాశం ఉంది. జిల్లాలో తొలకరి వర్షాలకే పత్తి, వరి పంటలను వేస్తారు. ఈ నెల చివరిలో తొలకరి వర్షాలు కురిస్తే విత్తేందుకు ఎరువులు, విత్తనాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ యేడు సకాలంలోనే సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించడంతో రైతులు వానాకాలం పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఈ ఏడు వర్షాధారంగా పండించే పత్తి పంటలకు మద్దతు ధర భారీగా పెరగడం, ఆశించిన

**గ్రామాల్లోకి చేరుతున్న నకిలీ పత్తి విత్తనాలు**




## కర్ణాటకలో విజయంతో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు









## రోడ్డెక్కుతున్న దుకాణాలు.. నడి రోడ్డుపైనే వాహనాల పార్కింగ్




## సమ్మర్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవడం సంతోషంగా ఉంది : కలెక్టర్




# నకిలీ విత్తనాల నియంత్రణపై చర్యలేవీ?

**(మొదటి పేజీ తరువాయి..)**

నిషేధం విధించినా రైతులు మాత్రం సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. ఇదే అదునుగా దళారులు గట్టు చప్పుడు కాకుండా అమ్మేందుకు సిద్ధమవుతున్నారు.

**ముందు చూపు లేని అధికారులు:**

నకిలీ విత్తనాల సరఫరాను అరికట్టేందుకు అధికారులకు ముందు చూపు కరువవుతుంది. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందంగా వ్యవసాయ శాఖ అధికారుల తీరు కనిపిస్తుంది. వానాకాలం సీజన్ దగ్గర పడడంతో వ్యాపారులు, రైతులు విత్తనాలు, ఎరువులపై దృష్టిసారిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఏటా జిల్లాలో నకిలీ విత్తనాల దందా వెలుగు చూస్తూనే ఉంది. అయినా అధికారులు కట్టడి చేసేందుకు చర్యలు చేపట్టడం లేదు. పోలీసులు, వ్యవసాయశాఖ అధికారుల సమన్వయంతో టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి జిల్లా సరిహద్దులు, ఫర్టిలైజర్ దుకాణాలపై ప్రత్యేక దృష్టిని సారించాల్సి ఉంటుంది.

నిషేధిత బీటీ - 3 పత్తి విత్తనాలపైనే రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఎందుకంటే కలుపు నివారణ లేకుండా పంట దిగుబడులు చేతికి వచ్చే అవకాశం ఉన్న బీటీ - 3 కోసం ఆసక్తి చూపుతున్నారు. కొన్నేళ్లుగా ఈ విత్తనాలను ప్రభుత్వం నిషేధించినా అమ్మకాలు మా త్రం కొనసాగుతున్నాయి. డిమాండ్‌కు అనుగుణంగా వ్యాపారులు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వీటిని విక్రయించేందుకు కొందరు వ్యాపారులు గ్రామాల్లో ప్రతినిధులను నియమించుకుని వారి ద్వారా రైతులకు అందజేస్తున్నారు. ఏజెంట్లకు ఎంతో కొంత కమీషన్ ఆశచూపుతూ విక్రయాలు పెంచుకుంటున్నారు. రైతుల డిమాండ్‌ను బట్టి ఆయా గ్రామాల్లో నకిలీ విత్తనాలను నిల్వ చేస్తున్నట్లు తెలుస్తుంది.

**రహస్యంగా దిగుమతి:**

వ్యాపారులు నిషేధిత పత్తి విత్తనాలను గుట్టుచప్పుడు కాకుండా ఇతర రా ష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి బీటీ - 3 విత్తనాలు సరఫరా అవుతున్నట్లు తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా తదితర ప్రాంతాల నుండి భారీగా తరలిస్తున్నట్లు సమాచారం. గతంలో పట్టుబడిన నకిలీ విత్తనాలన్నీ ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రల నుండి తరలించినవేనని అధికారులు పేర్కొంటున్నారు. వ్యాపారులు అదును చూసి వివిధ మార్గాల్లో సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. స్థానిక ంగా నిల్వ చేసుకున్న పత్తి విత్తనాలను రహస్యంగా ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్లలో గ్రామాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు అప్రమత్తమైనట్లు కనిపించడం లేదు.

## బీజేపీ మతోన్మాద చర్యలకు చెంప పెట్టు కర్ణాటక ఫలితాలు

**ప్రలోభాలకు లొంగకుండా బీజేపీకి తగిన బుద్ధి చెప్పిన ప్రజలు**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని**



**ఖమ్మం, ప్రభాతవార్త**

బీజేపీ మతోన్మాద చర్యలకు చెంప పెట్టులా కర్ణాటక ఎన్నికల ఫలితాలు ఉన్నాయనిసిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. బీజేపీ ప్రజలను ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన లెక్క చేయకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. లైగింక వేదింపుల అవమానానికి గురైన మహిళా రేజర్ల నిరసన కేంద్రం పెడ చెవిన పెడుతోందని ఫైర్ అయ్యారు. బీజేపీ ఎంపీ రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని కోరుతూ మల్లయోధులు నెల రోజులుగా ఆందోళనలు, నిరాహార దీక్షలు చేస్తున్నా నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. మహిళా రేజర్లకు మద్ధతుగా సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీ దిష్టి బొమ్మను దహనం చేసిన అనంతరం తమ్మినేని విలేకరులతో మాట్లాడుతూ కనీసం ప్రజాస్వామ్య విలువలను పాటించడం లేదన్నారు. మరో పైపు ప్రతిపక్షాలపై బురదజల్లేందుకు కేరళస్టోరీ అనే ఓ సినిమాను బయటకు వదిలారన్నారు.రాష్ట్రంలో ఆందోళనలు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ సెక్రటరీలు శనివారం మధ్యాహ్నం లోగా విధుల్లో చేరకపోతే ఉద్యోగాలు ఊడినట్లేనని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించడం చాలా దుర్మార్గమైన చర్య అని తమ్మినేనని విమర్శించారు. మోడీ ప్రభుత్వ దుర్మార్గపూరిత చర్యలకు కర్ణాటక ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. మహిళలను గౌరవించాలి, వారిని దేవతల్లా పూజించాలని బీజేపీ శ్రేణులకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేనని సుదర్శన్ హితబోద చేశారు. మహిళల పట్ల బీజేపీ నేతలకు ఏమాత్రం గౌరవ మర్యాదలు ఉన్నా రేజర్లపై లైంగిక వేదింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బండి పద్మ, మాచర్ల భారత, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు యం. సుబ్బారావు, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బండారు రమేషన, ఆర్. ప్రకాష్, దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య, టూటౌన్, తీ్రటౌనన, అర్బన్ మండల కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీను, బత్తిని ఉపేందర్, నాయకులు బండారు యాకయ్య, మీరా, కె.అమరావతి,గౌస్, భాగం అజిత తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఫలితాలతో అంబరాన్నంటిన కాంగ్రెస్ సంబురాలు



***భువనగిరి, ప్రభాతవార్త :***

కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆ ఆపీర్ట కార్యకర్తల ఆనందానికి అవధులు లేవు. సంపూర్ణ మెజార్టీ కాంగ్రెస్ సాధించి అధికారంలోకి రానున్నదని పూర్తి నమ్మకం కలగగానే ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు రోడ్ల మీదకు చేరుకుని మేళతాళాలతో కాంగ్రెస్ జెండాలు చేతబుని నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించి బాణాసంచా పేల్చి పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు.

సుదీర్ఘ కాలం అనంతరం పక్క రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించడాన్ని ఆ పార్టీ కార్యకర్తలు, అబిమానులు తెలంగాణలో విజయం సాధించినంత ఉద్వేగానికి గురై మనస్సు నిండా ఆనందం వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సైతం తెలంగాణలో కర్ణాటక ఎన్నికల ఫలితాలు పునరావృత్తమవుతాయి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నూతన ఉత్తేజాన్ని నింపుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ సారి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాహూల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కథలనున్నాయని ఆ పార్టీ నాయకులు అన్నారు.

**-యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో**

కర్టాక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఆ పార్టీకి చెందిన నాయకులు వేరువేరుగా ర్యాలీలు నిర్వహించి బాణాసంచా పేల్చి సీట్లు పంపిణీ చేసి ఆనందంగా సంబురాలు జరుపుకున్నారు. ప్రిన్స్ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు.

బీజేపీ నరేంద్రమోడీ చేసే మతరత రాజకీయాలకు ప్రజాస్వామ్యంలో తావు లేదని ఆ పార్టీని కర్ణాటక ప్రజలు తిరస్కరించారని అన్నారు. త్వరలో తెలంగాణలో జరిగే ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ విజయ్ దుందుభి మోగించి అధికారంలోకి రానున్నదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు, నక్కల ఆదినారాయణ, మహ్మద్ రఫీ, దిన్గోరి కూర వెంకటేష్, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్, మహ్మద్ ముజాఫర్, కౌన్సిలర్‌లు పచ్చల హేమలత, జగన్, నజీమా, సల్లావుద్దీన్, తంగేళ్ళపల్లి శ్రీవాణి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌లు పచ్చల హేమలత, జగన్, నజీమా, సల్లావుద్దీన్, తంగేళ్ళపల్లి శ్రీవాణి, మాజీ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ముత్త ముల్తాన్‌షా, యూత్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల వినయ్‌ఫయాజ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, సిరికొండ శివకుమార్, ఐఎన్‌టీయూసీ నాయకులు తుమ్మల రాజు, నరాల మహేష్, ఐలయ్య, అమాలి సంఘం కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా దివ్యాంగ ఆదర్శ వివాహం

**- ప్రేమకు వైకల్యం దాసోహని నిరూపించిన ఆదర్శజంట**

**కొత్తగూడెం టౌన్, మే 13 - ప్రభాతవార్త:**

తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం, దివ్యాంగ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో 13వ దివ్యాంగ ఆదర్శ జంట వివాహం స్థానిక బాబూక్యాంప్ రామాలయం ప్రాంగణంలో ఘనంగా జరిగింది. విద్యుత్ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి దివ్యాంగుడిగా మారిన గుబ్బల సతీష్‌ను సకలాంగురాలైన శిల్ప వివాహం చేసుకోవడానికి ఇష్టపడగా, వారి అభ్యర్ధన మేరకు టీవీపీఎస్ ఆధ్వర్యంలో వివాహాన్ని జరిపించారు. ఆదర్శ జంటను ఊకంటి గోపాలరావు, ఎడవల్లి కృష్ణ, కూసన వీరభద్రం, మొరిశెట్టి భవాని ప్రసాద్, శివ, కామేష్, రత్నకుమారి, వెంకన్న, మొక్కల రాజశేఖర్, గుండపనేని సతీష్, కన్నా, రాజేష్, రిషి తదితరులు ఆశీర్వదించారు.

## శ్రమశక్తి అవార్డు గ్రహీతలకు సన్మానం

**కొత్తగూడెం టౌన్, మే 13 - ప్రభాతవార్త:**



ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మకరమైన శ్రమశక్తి అవార్డును రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కార్మికశాఖా మంత్రి సామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా స్వీకరించిన అవార్డు గ్రహీతలు అయిన సింగరేణి ఉద్యోగులను కొత్తగూడెం కారోనపరేట్ టీబీజీకేఎస్ కార్యాలయంలో సన్మానించారు. టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కెంగెర్ల మల్లయ్య ఆధ్వర్యంలో వారిని సన్మానించి అభినందనలు తెలిపారు. కార్పోరేట్ నుంచి కే.తిరుపతి, మోరె రమేష్, స్వామి, ఏరియా నుంచి కాపు కృష్ణ, కూసన వీరభద్రం, సత్తుపల్లి నుంచి శ్రీనివాసరావు, మూర్తిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేట్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొన్నారు.

## కాపుకృష్ణకు ఘన సన్మానం



**కొత్తగూడెం, మే 13 - ప్రభాతవార్త:**

శ్రమశక్తి అవార్డు గ్రహీత కాపు కృష్ణకు టీబీజీకేఎస్ రాష్ట్ర అద్యక్షుడు బి.వెంకట్రావ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగెర్ల మల్లయ్యలు ఘనంగా సన్మానించారు. కార్పోరేట్ ఉపాధ్యక్షుడు ముప్పాని సోమిరెడ్డి ఆధ్వర్యంలో శ్రమశక్తి అవార్డు గ్రహీతలకు శాలువాలు కప్పి సన్మానించారు. మేడే సందర్భంగా కార్మికుల కోసం నిరంతరం శ్రమిస్తున్న వారికి అరుదైన గౌరవం దక్కిందని, ఈ అవార్డులు వారిపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ రజాక్, బొటిక రాజశేఖర్, జేబీ మోహన్, సుధాకర్‌రెడ్డి, చెరిపల్లి నాగరాజు, గోపు కుమారస్వామి, గడప రాజయ్య, గణేష్, సదానందం, నాగమోహన్, అశోక్, ఎన్విరావు, హైదర్, సూరజ్, శేఖర్, హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ బ్యాగులే ఆ ఐదుగురిని బ్రతికించాయి

వైరా, మే13,(ప్రభాతవార్త): వైరాలోని పినపాక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓపెన్ అయిన ఆరు ఎయిర్ బ్యాగులు ఐదు ప్రాణాలు బ్రతికించాయి. కారులో ప్రయాణిస్తున్న వారంతా సీటు బెల్టు ధరించడంతో ప్రమాద సమయంలో ఉన్న ఎయిర్ బ్యాగులు ఓపెన్ అయ్యాయి. ఎయిర్ బ్యాగులు ఓపెన్ కాకుంటే ఆ కారులో ప్రయాణిస్తున్న వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండేది. కారులో ప్రయాణిస్తున్న మహిళ గుండె ఆగిపోయి కారులో నిస్తేజంగా ఉండటంతో ఆమె మృతి చెందిందని అందరూ భావించారు. అయితే ఆమెకు వెంటనే రోడ్డుపై వెళుతున్న కారు డ్రైవర్ సిపిఆర్ చేసి పునర్జన్మ ప్రసాదించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శ్రీకాకుళం సమీపంలోని సింగపూరం గ్రామానికి చెందిన ఆటకేశం వరంగల్ ఎస్‌బిఐ బ్యాంకులో ఉద్యోగ పనిచేస్తున్నారు. అయితే ఆటకేశం పిన్నమ్మ కమలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని చూసి ఎందుకు వరంగల్ నుంచి తన భార్య సునీత కుమారుడు సాత్విక్, కుమార్తె జాన్విత తల్లి నాగర్నతతో కలిసి శ్రీకాకుళం సమీపంలోని సింగపూర్ గ్రామానికి కారులో బయల్దేరారు. వైరా మండలం స్టేజీపినపాకకి గ్రామమ సమీపంలోని ఇండియన్ ఆయిల్ బంకు వద్ద జాతీయ ప్రధాన రహదారిపై



ఉన్న స్పీడ్‌బ్రేకర్లు వదనద వైరాకి తల్లాడ వైరా వైపు వెళుతున్న టిప్పర్ ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న వీరి కారు టిప్పర్‌ను ఢీకొట్టింది. టిప్పర్ వెనుక భాగంలో బంపర్‌లో కారు ఇరుక్కుపోవడంతో 200 మీటర్ల దూరం కారును టిప్పర్ ఈడ్చుకొని వెళ్లింది. అయితే ప్రమాదానికి గురైన పోర్టు టైటానిక్ కారులు వారంతా సీటు బెల్టులు పెట్టుకోవడంతో అన్ని ఎయిర్ బ్యాగులు ఓపెన్ అయ్యాయి. దీంతో పెను ప్రమాదం తప్పింది. లేకుంటే కారులో ఉన్న వారికి ప్రాణహాని కలిగేది. కారులో ప్రయాణిస్తున్న నాగరత్నం గుండె భయంతో ఆగిపోయింది. దీంతో మృతి చెందిందని స్థానికులు భావించారు. అయితే ఆ సమయంలో ఒక కారు డ్రైవర్ ఆమెకు సిపిఆర్ చేయడంతో ఆమె స్పృహలోకి వచ్చింది. అదేవిధంగా కారులో ప్రయాణిస్తున్న ఆటకేశం సునీత దంపతులకు స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన నాగరత్నను ఖమ్మం ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు 108 వాహనంలో తరలించారు. వైరా బ్లూకోల్ట్ సిబ్బంది బాల్కు ముకేష్‌లు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి ట్రాఫిక్‌ను పునఃరుద్ధరించారు. వైరా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సత్తుపల్లిలో కాంగ్రెస్ సంబరాలు

సత్తుపల్లి, మే 13, (ప్రభాతవార్త): కర్ణాటక రాష్ట్రంలో జరిగినటువంటి ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ 136 స్థానాలు కైవశం చేసుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం పట్ల సత్తుపల్లిలో మాజీ మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శనివారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మండల, మరియు పట్టణ అధ్యక్షులు శివ వేణు, కొత్రపాటి సాల్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ల అప్పారావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు,



కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ రింగ్ సెంటర్‌లో బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ పరిపాలన కర్ణాటక రాష్ట్ర ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించారని శివ వేణు, కొత్రపాటిసాల్మన్ రాజులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల, బడుగు, బలహీనుల పక్షాన ఉన్నది అనడానికి కర్ణాటక ఎన్నికల ఫలితాలే నిదర్శనమని కర్ణాటక ఎన్నికల ఫలితాలతో దేశంలో మార్పు మొదలైందని, ప్రజలు రుజువు చేశారని ఆ రాష్ట్ర ప్రజలందరికీ కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎ. వెంకటేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షులు రాయల కోటేశ్వరరావు, వెంకటాచారి, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కృష్ణ కుమారి, వఱపర్తి కుమారి, దొంతు సరోజిని, ఆ పార్టీ నాయకులు పెద్దిరాజు, నాగళ్ల రామారావు, హరిప్రసాద్‌రావు, శంకర్‌రెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

పెనుబల్లి రూరల్, మే 13, (ప్రభాతవార్త): కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించడంతో వి.ఎం.బంజర్ రింగ్ సెంటర్‌లో శనివారం కార్యకర్తలు, నాయకులు, బాణా సంచాకాల్చి ప్రజలకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెలికాని రాజబాబు మాట్లాడుతూ తెలంగాణలో రానున్న ఎన్నికలలో గెలిచేంది కాంగ్రెస్ ప్రభుత్వమే అని,బీఆర్ఎస్, బీజేపీ కొన్ని సంవత్సరాలుగా ప్రజా సంక్షేమమే గాలికి వదిలేసిందని, మత తత్వ ముసుగులో విధ్వంసం సృష్టిస్తున్నాయని, బీఆర్ఎస్ కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని దోచుకుంటుందని, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని, రైతుల బాధలు పట్టించుకునే నాథులే లేరన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల



ఉపాధ్యక్షులు వడ్లమూడి కృష్ణయ్య, బెల్లంకొండ సీతారాములు,పాక వెంకటేశ్వరరావు, వేముల నర్సింహారావు, బొర్రా రవి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే13, (ప్రభాతవార్త): ఉపాధి కూలీలు పనిసమయంలో ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి రాంచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దారుకు అందజేశారు. అనంతరం మాట్లాడు తూ.. తెల్లరేషన్‌కార్డు ఉన్న వారికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించాలన్నారు. ఉపాధిహామి పనులు 260రోజులకు పెంచాలన్నారు. పనిచేస్తున్న కూలీలకు టెంట్లు, మంచినీరు అందించాలన్నారు. చిన్నపిల్ల లను పట్టుకోవడానికి ఆయాను, మెడికల్ కిట్‌లు అందుబాటులో ఉంచాల న్నారు. పనిముట్లను అందజేయాలన్నారు. రోజువారి కూలీ 650కి పెంచా లని, వారానికి ఒకసారి కూలీ చెల్లించాలని అన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ విజయంపై సంబరాలు

కురవి, మే13, (ప్రభాతవార్త): కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ భారీ విజయంతో మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. మండలపార్టీ అధ్యక్షుడు నారాయణ రాజేందర్‌కుమార్ మాట్లాడుతూ.. కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ విజయం బిజెపికి చెంపపెట్టులాంటిదన్నారు. ఎన్నికల్లో గెలువడానికి కుల,మతాల్లో చిచ్చుపెడుతు పబ్బం గడుపుకుం టున్న బిజెపిని ప్రజలు విస్మరిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇదేతరహాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరభద్రంగౌడ్, రజనికాంత్, రవినాయక్, రమేష్‌నాయక్, పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### సీతారాంపురంలో చోరీ

కారేపల్లి, ప్రభాతవార్త, మే 13



సింగరేణి మండలం సీతాపురంలో శనివారం తెల్లవారుఝామున జరిగిన దొంగతనంలో ఉప్పునూరి వెంకటరెడ్డి ఇంట్లో దొంగలు పడి రూ. 50వేల నగదు, 2 తులాల బంగారం ఎత్తుకెళ్లినట్లు కారేపల్లి ఎస్ఐ పి రామారావు తెలిపారు. భార్యాభర్తలు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో లోపలికి ప్రవేశించిన దొంగలు టేబుల్‌లో దాచి ఉంచిన రూ. 50వేల నగదు, రెండు తులాల బంగారం ఎత్తుకెళ్లారు దీనికి సంబందించి బాదితులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు విచారించి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

### అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి



టేకులపల్లి, (ప్రభాతవార్త): మండలంలోని గంగారం ఆశ్రమ పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు గణపతిరావు (52) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఉపాధ్యాయుడు మృతికి ఆశ్రమ పాఠశాల హెచ్ఎం వాల్యాతోపాటు ఉపాధ్యాయులు నివాళులర్పించి, వారి కుటుంబాని పరామర్శించారు.

### రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

కామేపల్లి, మే 13 (ప్రభాతవార్త): రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారిలోని కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాసు రోడ్‌లో చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి....సింగరేణి మండలం పాత కమలాపురానికి చెందిన వద్దే రాంబాబు (46) కొత్త లింగాల నుండి కమలాపురానికి మోటార్ సైకిల్ పై వెలుతుండగా ఎదురుగా వస్తున్న గేదెను తప్పించబోయి ఆ రహదారిలో కాలినడకన వెలుతున్న కొత్త లింగాలకు చెందిన ధార మోషేను అదుపుతప్పి ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు.గాయపడిన వారిని స్థానికులు చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ వద్దే రాంబాబు శనివారం మృతి చెందారు.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ బాధిత కుటుంబీకులు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ తెలిపారు.

### కార్మికపక్షపాతి తోట బిక్షం

మహబూబాబాద్, మే13, (ప్రభాతవార్త): నిరంతరం కార్మికుల అభ్యున్నతికోసం పాటుపడుతూ కార్మిక పక్షపాతి తోట బిక్షం అని సిపిఐఎం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సూర్నపు సోమయ్య అన్నారు. శనివారం తోటబిక్షం ద్వితీయ వర్ధంతి సందర్భంగా స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పీడిత,తాడిత ప్రజల కోసం అనునిత్యం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. హమాలీ, భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం తపిస్తూ వారికి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించాడన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్ధన్, ఎడ్ల రమేష్, నాయకులు అలువాల వీరయ్య, గునిగంటి రాజన్న, బానోత్ సీతారం, కుర మహేష్, దుడ్డెల రాంమూర్తి, సమ్మెట రాజమౌళి, గుట్టయ్య, బిక్షం కుటుంబ సభ్యులు శ్రీనివాస్, యాకయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## లో వోల్టేజ్‌ను అధిగమించడానికి ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటు

**-సారపాక ఏఈ, స్థానిక లైన్‌మెన్**

**చొరవతో తీరిన కరెంటు కష్టాలు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



నాగినేనిప్రోలు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ ఎస్టీ కాలనీ గొమ్ముూరు కాలనీలలో తరుచూ అధికలోడులో వోల్టేజ్ కారణంగా రాత్రి వేళలో కరెంటు అంతరాయం కలుగుతుందని గుర్తించి స్థానిక లైన్‌మెన్ ప్రసాద్ సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్ కోటేశ్వరరావుతో పాటు సారపాక ఏఈ ఉపేందర్ దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో తక్షణమే స్పందించిన ఆయన ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. దీంతో ఆయా కాలనీలలో కరెంటు సమస్య తక్షణమే తీర్చేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేశారు. స్థానిక హెల్పర్ దినేష్‌లతో కలిసి శనివారం ఆయా కాలనీలలో ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేశారు. స్థానిక కాలనీల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను ప్రశంసించారు.

## సావిత్రమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన రేగా

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్‌కు చెందిన డాక్టర్ చెన్నం సత్యనారాయణ ప్రసాద్ మాతృమూర్తి సావిత్రమ్మ శుక్రవారం తెల్లవారుజామున మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు బూర్గంపహాడ్‌లోని వారి స్వగృహానికి వచ్చి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి సంఘీభావం ప్రకటించారు. రేగా వెంట బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లూరిపల్లి వంశీ, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సాబీర్‌పాషా, సుబ్రహ్మణ్యం, శ్రీను, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం ఎస్సై బదిలీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎం.రవికుమార్ బదిలీ అయ్యారు. రవికుమార్‌ను దమ్మపేట పోలీసుస్టేషన్‌కు బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ వినీత్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దమ్మపేట ఎస్సై శ్రావణ్‌కుమార్‌ను దుమ్ముగూడెంకు బదిలీ చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ వినీత్ .జీ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా దుమ్ముగూడెంలో విధులు నిర్వహించిన ఎస్సై రవికుమార్ 23.09.2020వ తేదీన దుమ్ముగూడెం ఎస్సైగా బాధ్యతలు చేపట్టి ఇప్పటి వరకు నిర్వహించారు.

# జేపీఎస్‌లను పర్మినెంట్ చేయాలి

**-దుమ్ముగూడెం మండల**

**కాంగ్రెస్ పార్టీమద్దతు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



రాష్ట్ర వ్యాప్తంగా గత 16 రోజుల నుండి సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం లక్ష్మీనగరంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్‌లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, కార్యదర్శులతో వెట్టి చాకిరి చేయించుకుని ప్రభుత్వం వారిని పట్టించుకోకపోవడాన్ని ఆయన ఖండించారు. కరోనా సమయంలో గ్రామాలలోని కార్యదర్శులు అందించిన సేవలు మరువలేనివని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బైరెడ్డి సీతారామారావు, సీరపు అప్పలరెడ్డి, సంఘాల వెంకటేష్, లంకా శివకుమార్, కనుబుద్దిదేవా, కుర్సం మారయ్య, జిలకర్ర వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



**-బహుజన సమాజ్ పార్టీ మద్దతు :** జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెకు దుమ్ముగూడెం మండల బహుజన సమాజ్ పార్టీ మద్దతు తెలిపారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కంచర్ల సింహాద్రి, శనివారం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ .. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలో బైరి సోని అనే జేపీఎస్ ఉద్యోగిని ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని ఆమె మృతికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. బైరి సోని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జేపీఎస్‌లను రెగ్యులైజేషన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**-టిడిపి మద్దతు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జేపీఎస్‌ల విషయంలో బేషజాలకు పోకుండా పెద్ద మనస్సులో వారిని ఆదుకోవాలని వారి ఉద్యోగాలను పర్మినెంట్ ఛేసి ఉద్యోగ భద్రత కల్పించాలని దుమ్ముగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**-జేపీఎస్‌లకు ప్రజాపంద మద్దతు :** జేపీఎస్‌ల న్యాయమైన సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం త్వరిత గతిన పరిష్కరించి వారికి న్యాయం చేయాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేపీఎస్‌లు చేస్తున్న సమ్మెకు తమ పార్టీ పూర్తిగా మద్దతు తెలుపుతుందని ఆయన తెలిపారు. జేపీఎస్‌లతో వెట్టి చాకిరి చేయించి వారిని రాష్ట్ర ప్రభుత్వం హీనంగా చూస్తుందని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వీరభద్రం, అర్జున్, బాబు, కన్నయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## కర్ణాటక నుంచే బిజెపి పతనం ఆరంభం

**-ఎమ్మెల్యే పొదెం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలును అట్టహాసంగా నిర్వహించారు. ఈ విజయోత్సవ వేడుకలలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య పాల్గొని క్యాంపు కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ సెంటర్‌కు చేరుకొని అక్కడ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి, భారీ స్థాయిలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకుంటూ కాంగ్రెస్ శ్రేణులు ఒక పండుగలాగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరయ్య మాట్లాడుతూ.. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసినటువంటి అక్కడి ప్రజానీకానికి పాదాభివందనం చేస్తున్నానని, బిజెపి ప్రభుత్వం డబ్బుతో అధికారం మదంతో ఎన్ని కుట్రలు కుతంత్రాల చేసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉండి కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడ్డారని, త్వరలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగల శ్రీనివాసరెడ్డి, తాండ్ర నరసింహారావు, అడబాల వెంకటేశ్వరరావు, బలుసు నాగ సతీష్, బత్తుల తిరుపతయ్య, పులిగుండాల సర్పంచ్ సోడే చలపతి, సరేళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, రాంప్రసాద్, మాదాపూర్ రాజు, మహిళా కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి, పందాల సరిత, తుమ్మల, రాణి, పుట్ట జానకీరాణి, ఒంపోలు దేవకి తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎస్సై ఆవులఅనిల్‌యాదవ్ అక్రమ సస్పెండ్‌ను ఖండించండి

**-పాండవుల భిక్షం**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ఆర్టీసీ బస్సులో జరిగిన సంఘటనపై ఉన్నత అధికారులు లోతుగా విచారించి చర్య తీసుకుంటే బాగుండేదని పాండవుల భిక్షం అన్నారు. ఎస్సై అనిల్‌యాదవ్ వృత్తి పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి అని, సదరు మహిళ ఇచ్చిన ఫిర్యాదు తప్పుడుదని, చూసిన వారు చెపుతున్నారని, ఇటువంటి తప్పుడు ఫిర్యాదుల పట్ల నిర్ణయాలు తీసుకుంటే నిబద్ధత కలిగిన అధికారుల పట్ల ప్రజలలో విశ్వాసం పోతుందన్నారు. ఇప్పటికైని అనిల్ పట్ల కొంతమంది అధికారులు వ్యవహరించిన తీరు మార్చుకుని సస్పెండ్ ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు.

# 'కాంగ్రెస్' శ్రేణుల విజయోత్సవాలు

## -పట్టణంలో మోటార్‌సైకిల్‌ర్యాలీ

మధిర,మే13ప్రభాతవార్త

కర్నాటకలో శనివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్‌పార్టీ సింగిల్‌గా అధికారాన్ని చేపట్టే మెజారీటిని కైవసం చేసుకోవడంతో ఈవిజయాన్ని మధిరలో ఆపార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. పార్టీ కార్యాలయం కేశవ్‌భవన్‌నుండి మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ ఆధ్వర్యంలో శ్రేణులు మోటార్‌సైకిల్‌ర్యాలీని నిర్వహించి బాణాసంచాకాల్చి స్వీట్లు పంచారు. ఈసందర్భంగా సూరంశెట్టి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ మతఛాందసవాదంతో అలజడులను సృష్టిస్తున్న బిజెపి ప్రభుత్వం కర్నాటకలో కూడా ఇదే విధానాన్ని కొనసాగించిందన్నారు. ఎన్నికలల్లో ప్రజలను డబ్బులతో మభ్యపెట్టి అడ్డదారిలో అధికారాన్ని సొంతం చేసుకోవాలని యత్నించిందని, నేడు ప్రజలు,ప్రత్యేకించి



పేదమధ్యతరగతి ప్రజలు బిజెపి ప్రలోభాలతకు లొంగకుండా విలువలతో కూడిన ఓటుతో బిజెపికి బుద్ధిచెప్పారన్నారు. లౌకిక ప్రజాస్వామ్య విలువలతో ప్రజారంజకమైన ప్రభుత్వంను ఏర్పాటుచేయడం, తాద్వారా అన్నివర్గాలకు న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్న విషయం అన్నివర్గాలప్రజల్లో నెలకొన్నదన్నారు. కర్నాటకలో ప్రస్తుత పరిణామాలు దేశంలో, తెలంగాణాలోనూ రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు అనుకూలంగా నిలువనున్నారని అభిప్రాయం వ్యక్తంచేసారు. ఈకార్యక్రమంలో నాయకులు చావావేణు, కౌన్సిలర్ కోనాధనికుమార్, పులిబండ్లచిట్టిబాబు, మదార్‌సాహేబ్,తూమాటినవీన్‌రెడ్డి,అద్దంకిరవికుమార్,కర్నాటిరామారావు,వెంకటరమణనాయక్,ఎ ారుపల్లివిజయ్,జహంగీర్,ఉద్దండయ్య,ఆదిమూలంశ్రీనులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబురాలు

ఎర్రుపాలెం, ప్రభాతవార్త :

కర్ణాటక ఫలితాలపై ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కడూఆ కాంగ్రెస్‌దే విజయఢంకా మోగించనుందని అన్నారు. మత రాజకీయాలకు చోటు లేదని, తాజా ఫలితాలను భట్టి స్పష్టమైందన్నారు. నడ్డా, అమిత్, మోదీ వంటి నేతలు ప్రచారం చేసినా కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు పట్టం కట్టారన్నారు. బీజేపీకి కాలం చెల్లిందని పేర్కొన్నారు. అవినీతి ప్రభుత్వాన్ని కర్ణాటక ప్రజలు గద్దె దింపారని వివరించారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు



పనిచేస్తున్నాయని కర్ణాటక ఫలితాలు తెలంగాణలో కూడా పునరావృతం అవుతాయని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని సోనియమ్మ కలలు కన్న బంగారు తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శీలం ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బండారునరసింహారావు, శీలం శ్రీనివాస్‌రెడ్డి, హనుమకొండ భార్గవ్‌నాయకుడు, పీఏసీఎస్ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీపాషా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాసరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ శ్రీను, గాంధీపథం అధ్యక్షులు రావూరి నాగబాబు, సర్పంచ్ బూసుపల్లి వెంకటరెడ్డి, టౌన్ యూత్ నాయకులు సూరంశెట్టి రాజేష్, షేక్ బాషా, నాయకులు గూడేటి బాబురావు, నంద్రు జనార్ధన్ దేవరకొండ వెంకటరత్నం, దేవరకొండ ఏడుకొండలు, మెట్టు దేవరకొండ అనిల్‌కుమార్, పార్శపు ప్రసాద్, దోమందుల వీరయ్య, దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు, దేవరకొండ ప్రభాకర్‌రావు, పీ.ప్రపుల్‌కుమార్, గూడేటి మోహన్‌రావు, ఇనపనూని ఏసోబు, గట్టిగుండె కమలాకర్, సగ్గుర్థి వెంకటనారాయణ, సంజీవరావు, భూపాల్‌రెడ్డి, ముంగి ఓభయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

-

# బెల్లయ్య నాయకత్వంలో విజయోత్సవ ర్యాలీ

ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్

కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ బారీ మెజార్టీతో గెలుపొందడంతో మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో అదివాసీ కాంగ్రెస్ జాతీయ ఉపాద్యక్షులు బెల్లయ్యనాయక్ అద్వర్యంలో శనివారం బారీ స్థాయిలో విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రదర్శనలు డ్యాన్స్‌లు నృత్యాలు చేస్తూ నెహ్రూసెంటర్‌వరకు సాగింది. నెహ్రూసెంటర్‌లో టపాసులు పేల్చి స్వీట్లు పంచారు. కర్నాటకలోని కొన్నినియోజకవర్గాలకు బెల్లయ్యనాయక్ ఇన్‌చార్జీగా బాద్యతలు చేపట్టిన చోట కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందటంతో మానుకోటలోని కాంగ్రెస్ కార్యకర్తలు బెల్లయ్యనాయక్‌కు స్వీట్లు తినిపించారు. ఈ సందర్బంగా



బెల్లయ్యమాట్లాడుతూ బిజెపి ప్రజలను ఎంతగా రెచ్చగొట్టినా తీర్పు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఇచ్చారని తెలిపారు. దేశ ప్రజలు రాహుల్ గాంధీ ,కాంగ్రెస్ వైపుగా చూస్తున్నారని అందుకు కర్నాటక ఎన్నికలే తార్కాణమని 136 స్థానాలు ఇచ్చితిరుగులేని మెజార్టీ ఇచ్చిన కర్నాటక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు .ఈ విజయోత్సవంలో మాజీజడ్‌పిటిసి జిన్నారెడ్డి



పద్మజా వెంకటేశక్వర్లు తదితరులు ఉన్నారు.

బయ్యారంలో

బయ్యారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు టపాసులు పేల్చి స్వీట్లు పంచారు. ప్రజలు కాంగ్రెస్ వైపుగా చూస్తున్నారని అందుకు కర్నాకట ఫలితాలే నిదర్శనమని తెలిపారు. ఈసందర్బంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కర్నాటకలోని ప్రజలు తిరుగులేని మెజార్టీని ఇచ్చారని అన్నారు.

## కర్ణాటకలో విజయంపై సంబరాలు

మహబూబాబాద్, మే13, ప్రభాతవార్త

జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యాలయంలో కర్ణాటకలో కాంగ్రెస్ విజయంతో సంబరాలు జరుపుకున్నారు. డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ భూక్య మురళీనాయక్‌ల ఆదేశాల మేరకు డిసిసి కార్యాలయం నుండి మధర్‌థెరిస్సా సెంటర్



వరకు భారీ ర్యాలీగా వెళ్లి టపాసులు పెల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు గంధసిరి శ్రావణ్ మాట్లాడుతూ.. ప్రజల్లో కాంగ్రెస్‌పార్టీపై ఆధరణ ఉందడానికి ఈ విజయం నిదర్శనం అన్నారు. బిజెపి పాలనలో అన్నివర్గాలకు తీరని అన్యాయం జరిగుతుందని కర్ణాటక ప్రజలు భావించి కాంగ్రెస్‌కు పట్టంకట్టారన్నారు. బిజెపి మద్యం, డబ్బు, రాజకీయ పలుకుబడితో ఎన్ని పలోభాలకు లోనుచేసిన ప్రజలు మాత్రం అన్నింటిని తిప్పికొడుతూ కాంగ్రెస్‌కు ఘన విజయాన్ని అందించారన్నారు.




## విద్యార్థులు లక్ష్యసాధన దిశగా విద్యనభ్యసించాలి

### -భరత్'లో మెరిట్‌విద్యార్థుల అభినందన సభలో 'లింగాల'



మధిర,మే13ప్రభాతవార్త

విద్యార్థులు భవిష్యత్ లక్ష్యాలను ఎంచుకుని విద్యనభ్యసించడం ద్వారా మెరుగైనరీతిలో రాణిస్తారని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ పేర్కొన్నారు. శనివారం మధిర పట్టణంలోని భరత్ ఇ-టెక్నోస్కూల్‌లో అధినేత శీలంవెంకటరెడ్డి,డైరెక్టర్ విద్యాలతల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెరిట్ విద్యార్థుల అభినందనసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్కూల్‌లో ఈఏడాది పదోవతరగతి పరిక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత 10జిపిఎతో పాటు అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలతో సత్కరించారు. అనంతం ఆయన మాట్లాడుతూ గ్రామీణప్రాంత విద్యార్థులకు 35ఏళ్ళుగా విద్యాభోదనలు చేస్తూ ఎంతోమంది సామాన్య విద్యార్థులను మెరిట్‌లు సాధించేవిధంగా తీర్చిదిద్ది వారికి ఉజ్వలభవిష్యత్‌ను అందించిన ఘనత భరత్‌విద్యాసంస్థలదన్నారు. అంకురితదీక్షతో యాజమాన్యం నిర్వహించిన కృషితో ప్రతిఏడాదిలాగే ఈఏడాదికూడా విద్యార్థులకు మెరిట్‌మార్కులు రావడం అభినందనీయమని, ఇందుకు ప్రతిఒక ఉపాధ్యాయున్ని అయన అభినందించారు. ఈకార్యక్రమంలో ఎంఇవో వై.ప్రభాకర్,ఎంపిపి లలిత,హెచ్‌ఎం జింకలకోటేశ్వరరావు,కటికలరవీందర్‌రెడ్డిలతో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## సిసిరోడ్‌కు భూమిపూజ

మధిర,మే13ప్రభాతవార్త

మండల పరిధిలోని జాలిముడి గ్రామంలో గ్రామపంచాయితీ, జిల్లా పరిషత్ నిధులు రూ.10లక్షలతో నూతనంగా నిర్మాణం చేపడుతున్న సిసిరోడ్ పనులకు జిల్లాపరిషత్ ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ శనివారం భూమిపూజలు నిర్వహించారు. ఈక్రమంలో రామచంద్రాపురం గ్రామంలో కొత్తగా ఏర్పాటుచేసిన రేషన్‌దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలో పలుకుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఆయన వెంటఉన్నారు.

## నిరుపేదకుటుంబాలకు సరుకుల పంపిణీ



మధిరటౌన్,మే13ప్రభాతవార్త

మధిర పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారులు కోనాజనార్ధన్‌రావు ఆధ్వర్యంలో నిరుపేద,వ్యాధిగ్రస్త 30 కుటుంబాలకు శనివారం నిత్యావసరవస్తువులు ఆయన నివాసంలో పంపిణీచేసారు. వారి వివాహవార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాదిలాగే ఈఏడు కూడా నిరుపేదలకు స్థానిక సామాజికకార్యకర్త లంకాకొండయ్య ద్వారా మధిర,ఎర్రుపాలెం,బోనకల్,ముదిగొండ ప్రాంతాలకు చెందిన వారికి ఈవితరణను అందచేసారు. ఈకార్యక్రమంలో కోనాశ్రీధర్, కుటుంబసభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




## బలహీనవర్గాలకు సముచిత స్థానం

**-డాక్టర్ సంగని మల్లేశ్వర్**

*ఎడ్యుకేషన్ కేయూ, మే13 ప్రభాతవార్త :*



రాష్ట్రం ఏర్పడ్డ తరువాత సీఎంకేసీఆర్ గ్రామీణ ఆర్థిక పరిపుష్టికోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల వల్ల బీసీలకు మహర్ధశ వచ్చిందని, పెరిక కుల ఎంప్లాయీస్ అండ్‌ప్రొఫెషనల్స్ సొసైట ఆఫ్ ఇండియా (పెప్సి) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ కొనియాడారు. శనివారం గ్రేటర్ వరంగల్ పెరిక కుల ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ సొసైటీ ఆఫ్ ఇండియా కార్యవర్గ సమావేశం కేయూ జర్నలిజం విభాగంలో పెప్సీ గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు బేరే వీరన్న అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో పెప్సీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.సంగని మల్లేశ్వర్ డబుల్ డాక్టరేట్ సాధించినందుకు ఇటీవల కాలంలో పెప్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పన సిద్దులు, కొత్తడూడెం భద్రాద్రి జిల్లా సైనిక్‌వెల్ఫేర్ డైరెక్టర్‌గా నియమించినందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పెరిక సంఘం అధ్యక్షులు అంకత ఉమామహేశ్వర్‌రావును, ఆయిల్‌ఫామ్ డైరెక్టర్‌గా నియమించినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపి పెప్సీ ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో తిప్పనసిద్దులు, ముత్తయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, వీరయ్య, సతీష్‌కుమార్, ప్రతాప్, కేదారి, బుచ్చిమల్లు, మహేష్, రజిత, రాజయ్య, వీరన్న, నరేందర్ పాల్గొన్నారు.

## పల్లా రాజేవ్వర్‌రెడ్డిని కలిసిన కాంట్రాక్టు అధ్యాపకులు

*ఎడ్యుకేషన్ కేయూ, మే13 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో 12యూనివర్శిటీలలో కాంట్రాక్టు అధ్యాపకులు 1335మంది పనిచేస్తున్నారని, వారిని రెగ్యులరైజ్ చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ నాగయ్య, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రమాధవశాత్తు ఒకరికి తీవ్ర గాయాలు

*పర్వతగిరి, మే 13, ప్రభాతవార్త*



పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామంలో పసునూరి జంపయ్య(53),తన సైకిల్ పై వాటర్ క్యాన్ తగిలించుకొని కొంచెం గడ్డిమోపు సైకిల్ మీద పెట్టుకొని సైకిల్‌ను తోసుకుంటూ తన ఇంటికి వెళ్లే క్రమంలో ఇంతలో వరంగల్ నుండి పర్వతగిరికి బైక్ మీద వస్తున్న శరత్ అతి వేగంగా జంపయ్యను గుద్దడంతో కాళ్లు విరిగి గాయాలు బాగా అయ్యాయి.శరత్‌కు కూడా గాయాలు కావడంతో అక్కడ ఉన్న స్థానికులు 108కి కాల్ చేసి వారిని హాస్పిటల్‌కి తరలించారు.

# బైరి సోనిది బీఆర్ఎస్ ప్రభుత్వ హత్య

**- జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై కనికరం లేని సర్కార్**

**- బీఎస్పీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**

*కొత్తగూడెం టౌన్, మే 13 - ప్రభాతవార్త:*




జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరీ సోనీ ది ముమ్మాటికి తెలంగాణ ప్రభుత్వం చేసిన హత్యే అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బైరి సోనీ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలిపారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ... వరంగల్



జిల్లా ఖానాపురం మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరీ సోనీ పంచాయతీ కార్యాలయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత అని అన్నారు. గత 15 రోజులుగా జేపీఎస్‌లు తమ ఉద్యోగాన్ని రెగ్యులర్ చేయాలని, తమకు ఉద్యోగ భద్రత క ల్పి ం చా ల ని ప్రభుత్వాన్ని కోరుతూ సమ్మెక పూనుకున్నారని గురునత చేశారు. అయితే ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, పంచాయతీరాజ్‌శాఖా మంత్రి దయాకర్‌రావు కనీసం వారి కనీస డిమాండ్లను పరిష్కరించకపోగా వారి పట్ల కఠినంగా వ్యవహరించారని ఆరోపించారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో విధులకు హాజరైన సోనీ తనకు ఉద్యోగ భద్రత లేదని భావించే ఆత్మహత్యకు పూనుకొని తనవు చాలించిందని అన్నారు. పది వేల మంది జేపీఎస్‌ల జీవితాలతో ప్రభుత్వం అక్కసుతో కక్ష సాధింపు చర్యలతో వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జేపీఎస్‌లకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ రావు, శనిగరపు నిరంజన్, సాయి, తాటిపాముల హరికృష్ణ, రాయల జగదీష్, శారద, లక్ష్మీలు పాల్గొన్నారు.

# కర్ణాటకలో కాంగ్రెస్ హవా...

**- బీజేపీ పాలనలో ప్రజలు విసిగిపోయారు**

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి ఆధ్వర్యంలో సంబురాలు**

*కొత్తగూడెం, మే 13 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధి బస్టాండ్ సెంటర్ రైటర్‌బస్తీలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ఎదుట కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ గెలుపుతో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకలు, కార్యకర్తలు సమక్షంలో బాణసంచాకాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం అందరూ కూడా స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఎడవల్లి మాట్లాడుతూ... బీజేపీ కాలం చెల్లిందని, ప్రజలు బీజేపీ ప్రభుత్వం వల్ల ఎన్ని ఇబ్బందులు పడ్డారో ఎంత అవినీతి పాలనతో నరకయాతన అనుభవించారో ఓట్ల ద్వారా చూపించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతో సామాన్య బడుగు బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని ప్రజలు ఆలోచించారని, ఇక పతనం మొదలైందని, కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, మల్లికార్జున్, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, కొప్పుల రమేష్, ఆల్‌బర్ట్, సుబ్బారెడ్డి, సారంగపాణి, సత్యనారాయణ, నాగేశ్వరరావు, జరీనా, శనగ లక్ష్మణ్, శ్రీనివాస్, వసంత్, గడ్డిగుట్ట నరేష్, భట్టు గణేష్, నాగేశ్వరరావు, ఫకృద్దీన్, ఫైజుద్దీన్‌లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల బాణాసంచా పేల్చిన పార్టీ నాయకులు

*పర్వతగిరి, మే 13, ప్రభాతవార్త*



కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల పర్వతగిరి మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి,సంబురాలు నిర్వహించారు.బిజేపి కాలం చెల్లింది.కర్ణాటక ప్రజలు ఇచ్చిన తీర్పుతో బీజేపీ పని భారతదేశంలో అంతమైపోతుంది త్వరలోనే దేశం మొత్తంమీద బిజేపిని ప్రజలే ప్రజాస్వామ్యుతంగా అంతం చేస్తారు.ప్రజల మధ్య మతచిచ్చు పెట్టి యువతకి భవిష్యత్తు లేకుండా చేసి దేశాన్ని అన్ని రంగాల్లో వెనక్కి నెట్టుతున్నారు.దేశాన్ని తన దోస్తు ఆదానికి కట్టబెట్టి దేశ ప్రజల జీవితాలతో చీకట్లు నింపుతున్న మోదీని సాగనంపాల్సి న సమయమొచ్చింది అని మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ అన్నారు.ఆరు నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో రాబోవు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో అధికారంలోకి వస్తుందని,కర్ణాటక మాదిరి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు మంచి గుణపాఠం చెప్పుటకు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు,కేసీఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పడుట ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి అనిల్ రావు, పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, కంటెం సుధాకర్, కట్ల శ్రీనివాస్, లోకేష్, ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సంబురాలు

*చుంచుపల్లి, మే 13 - ప్రభాతవార్త:*



నియోజకవర్గంలోని విద్యానగర్‌కాలనీలో హనుమాన్ టెంపుల్‌లో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో సంబురాలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ విజయమని, రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. బీజేపీ పార్టీకి చెంప పెట్టని, ఇప్పటికైనా అరాచకాలు ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు హనుమాన్ జయంతి

*పాల్వంచ, మే 13 - ప్రభాతవార్త:*



హనుమాన్ జయంతి సందర్భంగా పాల్వంచలోని భజన మందిరంలో ఉన్న దశావతారముల శ్రీ సీతారామాలయంలో హనుమాన్ ఛాలీసా సూర్యాపేట కళాకారులచే ఏర్పాటు చేయబడిందని, ఉదయం 9 గంటల నుంచి 1 గంట వరకు అనేక అవార్డులు పొందిన చిన్నారులు దాక్షిని, శ్రీహిత, జశ్వితతో చక్కటి హనుమాన్ ఛాలీసాతో పాటు రామగానం చేసే ప్రదర్శన ఉంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని పారాయణంలో పాల్గొనాలని చెప్పారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పాల్వంచ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలువాది ప్రకాష్ తెలిపారు.

## పాదయాత్ర చేస్తున్న వారికి స్వాగతం

*పాల్వంచ, మే 13 - ప్రభాతవార్త:*



ఉత్తరప్రదేశ్ అయోధ్యనుంచి లక్నో రాజాజిపురం గ్రామ నివాసం అయిన రోహిత్‌కుమార్ సింగ్ అనే యువకుడు రామాయణం ప్రేరణతో అయోధ్య నుంచి శ్రీలంకకు పాదయాత్ర చేస్తున్నాడు. ఈ రోజు పాల్వంచ చేరుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనకు భోజన సదుపాయం ఏర్పాటుఎ చేసి నగదును అందించారు. ఈ కార్యక్రమంలో పొనిశెట్టి వెంకటేశ్వర్లు, శ్యాం, బాబు, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

*ఇల్లెందు రూరల్, మే 13 - ప్రభాతవార్త:*



ఇల్లెందు మండలంలోని ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీ చల్లసముద్రం గ్రామానికి చెందిన ఎంపీటీసీ పూనెం లింగమ్మ గ్రామ గ్రామానికి తిరుగుతూ ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్నారు. ప్రజలకు కావాల్సిన వసతులు సమకూర్చుతూ వీధిదీపాలు, రోడ్ల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజల సమస్యను వెంటనే తీరుస్తూ వారికి కావాల్సినటువంటి అన్ని సదుపాయాల్ని సమకూర్చేలా స్పందిస్తున్నారని ప్రజలు విశ్వసిస్తున్నారు. చెన్నంగల గడ్డ, ముకుందాపురం గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్దిదారులకు అందిస్తున్నారు. టీఆర్ఎస్ నాయకులు బందారి శ్రీనివాస్, ఐలూ నారాయణ, శ్రీను, సురేష్, నగేష్, శేషగిరి, జనార్ధన్‌లు పాల్గొన్నారు.

## విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా

*పాల్వంచ, మే 13 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణంలోని కరకవాగు పరిధిలోని నూతనంగా నిర్మించిన దేవాయలంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి, పోతురాజుల విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 10వ తేదీన ప్రారంభమైన పూజా కార్యక్రమాల్లో భాగంగా శనివారం విగ్రహ ప్రతిష్టలు జరిపారు. బ్రహ్మశ్రీ వేలునపల వీరస్వామి సిద్దాంతి గారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని పూజలు చేశారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు భట్టు సురేష్, భట్టు లచ్చిరాం, భట్టు మురళి, లక్ష్మణ్, వినోద్, బొందిలి రాంబాబు, మాలోత్ కోటి, భట్టు పాషా, భట్టు ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## గండికోట రహస్యం పోస్టర్ ఆవిష్కరణ

*పాల్వంచ అర్బన్, మే 13 - ప్రభాతవార్త:*



శ్రీమతి ఆర్ట్ క్రియేషన్ వమర్షి బ్రదర్స్ సమర్పించు గండికోట రహస్యం ఈ నెల 15వ తేదీన సోమవారం నాడు ప్రేక్షకుల ముందుకు రానుంది. నూతన నటి నటులతో అద్భుతంగా నిర్మించిన ఈ చిత్రం ప్రేక్షకుల మనస్సులను ఆకట్టుకునేలా ఉంటుందన్నారు. ఈచిత్రం కామెడి ప్రేక్షకుల త్రిల్లర్‌గా సామాజిక చైతన్యం, ధనం మూలం ఇదం జగత్ మధ్య జరిగే ఆసకినతకర సంఘటనలు, ఇతివృత్తింగా ఉంటుందని, రసవత్తరమైన రహస్యంతో ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సాదనాల రాజమణి, దర్శకుడు రవికుమార్, కథానాయకుడు పొదిల సత్యనారాయణ, నటులు శ్రీపాద సత్యనారాయణ, సుమంత్, సమి, కృష్ణ, ప్రతీ నాయకుడు షేక్ రసూల్, షేక్ మీరాహుస్సేన్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించిన విద్యార్థికి ఘన సన్మానం



*చంద్రుగొండ, మే 13 - ప్రబాతవార్త:*

మండలానికి చెందిన విద్యార్థిని చింతల సింధుప్రియ ఖమ్మంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా శనివారం చంద్రుగొండలోని కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎంపీసీ గ్రూప్‌లో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి చంద్రుగొండ గ్రామానికి మంచిపేరు తీసుకొచ్చిందని జెడ్పీటీసీ వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ సీట్లు సాధించడం పట్ల సంబురాలు

*చంద్రుగొండ, మే 13 - ప్రబాతవార్త:*



చంద్రుగొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సంబురాలుజరిగాయి. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ సీట్లు సాధించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బాణసంచాల కాలుస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు. కర్ణాటకలో పార్టీ మెజార్టీ సీట్లు రావడంతో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వస్తాయని మండల సీనియర్ నాయకులు, జెడ్పీటీసీ వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ బాబు, రమణ, షాబీర్ హుస్సేన్, రామకృష్ణ, కేశబోయిన నర్సింహారావు, మదార్ సాహెబ్, మనోహర్, బొర్రా సురేష్, కృష్ణవేణిలు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేసి అభివృద్ధి చేయాలి

*జూలూరుపాడు, మే 13 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేసి అభివృద్ధి చేయాలని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావును సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గోపాలరావు వినతి పత్రాన్ని అందించారు. శనివారం జూలూరుపాడు వచ్చిన హెల్త్ డైరెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. మండల ప్రజలకు సరైన వైద్య సేవలు అందుబాబటులో లేవని, పీహెచ్‌సీని సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేయడం వల్ల నాణ్యమైన వైద్యం అందే అవకాశం ఉందని అన్నారు. గతంలో 30 పడకల ఆస్పత్రిని నిర్మించి సరిపడా సపిబ్బందిని కేటాయించకపోవడం వల్ల రోగులకు సరైన వైద్యం అందడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మండల కేంద్రంలో పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేయాలని కోరారు.

## విద్యుత్ వైరును తాకిన డ్రిప్ పైపుల లారీ తప్పిన పెనుప్రమాదం

*ములకలపల్లి, మే 13 ప్రభాతవార్త :*

ఓ లారీకి పెనుప్రమాదం తప్పింది. వివరాలిలా ఉన్నాయి. ములకలపల్లి మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో ఏపీజీవీబీ సమీపంలో ప్రధాన రహదారిపై అధిక లోడుతో డ్రిప్ పైపులు లోడ్ చేసుకుని లారీ దమ్మపేట వైపు వెళుతోంది. అయితే జగన్నాధపురంలోని ఓ బంగారు దుకాణం వద్దకు రాగానే పైన 11కేవీ విద్యుత్ వైరును తాకింది. దీంతో ఆ వైరు అమాంతం తెగిపడింది. లారీపై ప్లాస్టిక్ పైపులు ఉండటంతో ప్రమాదం లేకపోయినప్పటికీ లారీ సమీపంలో ప్రజలు, వాహనదారులు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పినట్లయింది. ఈ పైపుల లోడు కాకుండా మరో లోడుతో వచ్చి ఉన్నట్లయితే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని స్థానికులు చెబుతున్నారు. ఎలాంటి ప్రమాదం జరకపోవడంతో అక్కడున్న వారు ఊపిరి పీల్చుకున్నారు.

# రోడ్డెక్కుతున్న దుకాణాలు.. నడి రోడ్డుపైనే వాహనాల పార్కింగ్

- బోడు రోడ్డు సెంటర్లో వాహన దారుల అవస్థలు
- రోడ్డు ఆక్రమించి అక్రమ సంపాదన
- ఆక్రమణపై పట్టించుకునే నాథుడేడి..?
- వాహనదారులకు తప్పని జరిమానాలు



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండల కేంద్రంలో బోడు రోడ్డు కూడలి ఆ కేంద్రానికి ఆయువుపట్టు. అలాంటి కూడలి ఆక్రమణలకు గురౌతుంది. అడ్డు చెప్పే వారు లేక పోవడంతో ఆడిందే ఆటగా మారింది. ఆర్అండ్‌బి స్థలాన్ని గజానికో అద్దె చెప్పి అమాయకుల వద్ద వసూలు చేసి జేబులు నింపుకుంటున్నారు. ఏ శాఖకు చెందిన అధికారులకు పట్టక పోవడంతో ఈ కూడలిలోని కొందరికి ఆడింది ఆటగా మారి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదేంటని ప్రశ్నించే గొంతు లేక పోవడంతో ఇష్టానుసారంగా ఆక్రమణల స్థలాలకు అద్దెలు వసూలు చేసుకుంటున్నారు. ప్రధాన కూడలి కావడంతో ద్విచక్ర వాహనాలు ఎక్కడ పెట్టుకోవాలో అర్థం కాక నానా యాతన పడుతున్నారు. రోడ్డుకు దగ్గరగా పెడితే పోలీసులు ఫోటోలు తీసి జరిమానాలు విధిస్తుండటంతో విస్తు పోతున్నారు. ఆక్రమణల స్థలంలో ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకునే అవకాశం ఉన్నా, పలుకుబడితో ఆక్రమణలు చేసి రోడ్డు మధ్యలోకే వచ్చి వ్యాపారాలు చేస్తుండటంతో ప్రజలు మిన్నకుంటున్నారు. బోడు రోడ్డులో అర కిలోమీటరు వరకు డివైడర్‌తో విస్తరణ చేసి వదిలేయడంతో, కూడలికి రాగానే రద్దీ పెరిగి ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు బిక్కుబిక్కు మంటూ వాహనాలు నడపాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రద్దీగా ఉండే సమయంలో కూడా పోలీసుల నిఘా లేకపోవడంతో అక్కడి యజమానుల ఇష్టారాజ్యమైంది. గజం స్థలాన్ని రోజుకు ఏబై రూపాయలకు అద్దెకిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నెలకోసారి ఆర్అండ్‌బి అధికారులు వచ్చి కొలతలు కొలిచి వెళ్లడమే తప్ప రహదారి విస్తరణ పనులు చేపట్టక పోవడాన్ని ప్రజలు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన కూడలి, ముఖ్యంగా ఎప్పుడూ రద్దీగా ఉంటే ప్రాంతంపై పోలీసులు కూడా నిఘా పెంచక పోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ రహదారిలోనే సింగరేణి ఇల్లెందు ఏరియాకు ఆయుపట్టు అయిన కోయగూడెం ఉపరితలగని ఉన్న విషయం విథితమే. అక్కడి నుంచి బొగ్గు రవాణా నిత్యం వేల టన్నుల్లో రోజుకు వందల లారీల్లో రాష్ట్రమే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా రవాణా అవుతున్న విషయం కూడా తెలిసింది. బొగ్గు లోడుతో వచ్చే లారీలు కూడా బోడు రోడ్డు సెంటర్‌కు రాగానే ప్రాణం గుప్పిట్లో పెట్టుకొని డ్రైవర్లు వాహనం నడపాల్సిన దుస్థితి ఏర్పడింది. స్థానికులు ఎవరికి చెప్పాలో, చెప్పినా పట్టించుకుంటారో లేదో అన్న భయంతో ఎవరికీ చెప్పుకోలేక లోలోపల కుమిలిపోతున్నారు. ముఖ్యంగా పండుగలు, సోమ, శనివారాలు వచ్చాయంటే ఇక్కడ రద్దీ విషయాన్ని చెప్పనలిమి కాదు. అయినా కనీసం రద్దీని అదుపు చేసే నాథుడు కూడా లేక పోవడంతో వాహన దారులు నానా ఇబ్బందులు పడుతూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. మండల కేంద్రానికి ఆయుపట్టు టేకులపల్లి గ్రామపంచాయతీ అయినా పంచాయతీ అధికారులు కూడా పట్టింపు లేకుండా పోయింది. రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేసే వారిని నివారించడంలో విఫలం అయ్యారనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఒకవైపు ఆటోలు, మరోవైపు ద్విచక్ర వాహనాలతో నిత్యం రద్దీ ఉండటమే కాకుండా పార్కింగ్ స్థలం కూడా లేక ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కొత్తగూడెం వెళ్లే మార్గంలో



ఈ కూడలి వద్దే ఆటోలు గుంపులుగా పెట్టడంతో మూల మలుపులో భారీ వాహనదారులు నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మూలమలుపులో గజం స్థలాన్ని రోజుకు రూ.ఏబైకి పైగానే అద్దెకిస్తు కొందరు అక్రమార్జనకు పాల్పడుతున్నారు. ఆర్అండ్‌బి అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు కాస్త దృష్టి సారించి ఆక్రమణలను తొలగించి రోడ్డుకు సెంటర్ నుంచి ఏబై అడుగుల దూరం వరకు విస్తరించి విశాలంగా ఏర్పాటు చేయడమే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చీపోయే వారికోసం మూత్ర శాలలతో పాటు, బస్‌సెల్టర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం కూడా ఉంది. జానెడు జాగను చూసి ఉరుకులు పరుగులుగా ఇష్టారాజ్యంగా అద్దెలకు ఇస్తున్న వారిపై అధికారులు కూడా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. వీధి వ్యాపారుల కోసం ప్రత్యేకంగా స్థలాన్ని ఏర్పాటు చేసి వారిని కూడా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉంది. దీనిని పాటిస్తే అటు ఆక్రమణలు తొలగించడమే కాకుండా, ఇటు రద్దీని కూడా నివారించిన వారవుతారు. ఏ ప్రమాదం కూడా జరగకుండా నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకున్న వారవుతారు. ఇక్కడ ఇల్లెందులోని కరెంట్ ఆఫీస్ సమీపంలో ఉన్న విధంగా విస్తారంగా తీర్చి దిద్దాల్సిన అవసరం కూడా ఉంది.

## జేపీఎస్‌లను పర్మినెంట్ చేయాలి

-జేపీఎస్‌ల సమ్మెకు సీపీయం మద్దతు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని సీపీయం పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోకి ములకపాడు గ్రామంలో యలమంచి సీతారామయ్య భవన్ వద్ద రేగుబల్లి ఎంపీటీసీ యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన సీపీయం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ .. జేపీఎస్‌లు చేస్తున్న సమ్మెకు సీపీయం పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్‌లను రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని పరిష్కరించాలని గత నాలుగు సంవత్సరాలుగా జేపీఎస్‌లు పల్లెల్లో ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి వారిని రెగ్యులైజేషన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీయం పార్టీ నాయకులు మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, యాసా శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కల్లూరి దేవీ, లక్ష్మీనగరం ఉపసర్పంచ్ గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, ఆంజనేయులు, వీర్రాజు, లక్ష్మీనర్సు, తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో విజయవంతంతో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు

-మండల కేంద్రంలో బాణా సంచా కాల్చి స్వీట్లు పంచుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు

-దుమ్ముగూడెం బైక్ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం పట్ల దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఆ పార్టీ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు సమక్షంలో కేక్‌ను కట్ చేసి స్వీట్‌లను పంచిపెట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల బాణాసంచాను పేల్చి సంబురాలు చేసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా లంకా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బైరెడ్డి సీతారామారావు, సీరపు అప్పలరెడ్డి, తోటమళ్ళ సంగీతరావు, లంకా శివ, కనుబుద్ది దేవా, కుర్సం మారయ్య, జిలకర వెంకటేశ్వర్లు, సందీప్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ పీఎల్‌వీ ట్రైనింగ్‌లో పాల్గొన్న జిల్లా ప్యారా లీగల్ వాలంటరీస్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ సొసైటీ అథారిటీ తలపెట్టిన అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్, రైతు సమస్యలపై, నేషనల్ అకాడమీ ఆఫ్ లీగల్ స్టూడెంట్స్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆఫ్, లా, నల్సర్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హై కోర్టు న్యాయమూర్తి పీ.నవీన్‌రావు, నల్సార్ పీసీ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు పాల్గొని భూమి, వ్యవసాయ సంబంధించిన చట్టాలు, పథకాల పరిచయాలు, సాగునీరు, విత్తనాల చట్టం, మార్కెట్, భూమి హక్కులు, పట్టాదార్ పాసు పస్తకాలు, అసైన్డ్ భూములు, రైతు భీమా, పంటల భీమా, చట్టపరంగా పలు అంశాలపై ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా న్యాయస్థానాల నుండి 11 మంది పీఎల్‌వోలు బీ.రామణి, పిలక రామ్‌రెడ్డి, ఎస్కె ఇమామ్, జీ.రమేష్, సతీష్ ఖండేవాల్, జీ.పవన్‌కళ్యాణ్, బీ.అనురాధ, వీ.కవిత, వీ.కిషోర్‌కుమార్, జీ.రామకృష్ణ, ఎన్‌జీవో మిట్టకంటి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

# ఈ 18న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

## క్రీడాకారుల వయస్సు, ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలి

ఖమ్మం ప్రభాతవార్త :

జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18న సీనియర్ పురుషులు, మహిళలకు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మందుల వెంకటేశ్వర్లు,షఫిక్ అహ్మద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలకు వచ్చే క్రీడాకారులకు 18 సంవత్సరాలకు పైబడి ఉండాలని అన్నారు. అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈనెల 25 , 26వ తేదీలలో ఖమ్మంలో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు



వారు తెలిపారు.ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 18న ఉదయం 8 .గంటలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియానికి రావాలని అన్నారు.ఎంపికలకు వచ్చే క్రీడాకారులు తమ వయస్సు ధ్రువీకరణ పత్రాలను వెంట తీసుకొచ్చుకోవాలని కోరారు.

## బ్రిలియంట్ విద్యార్థులను ఘనంగా సన్మానించిన రేగా

సారపాక ప్రభాతవార్త:



స్థానిక సారపాక బ్రిలియంట్ విద్యా సంస్థలలో ఇటీవల ప్రకటించిన ఇంటర్, ఎస్ఎస్‌సి ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగాకాంతారావు పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి విద్యార్థులకు స్వీట్స్ తినిపించి అభినందనలు తెలియజేశారు. బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ నేతృత్వంలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలోని రాష్ట్రస్థాయి మార్కులు సాధించినందుకు ఎంతో గర్వంగా ఉందని, రాబోయే కాలంలో బ్రిలియంట్ స్కూల్, జూనియర్ కాలేజ్ మరెంతో ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకుల బృందం, బ్రిలియంట్ విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ విజయం పట్ల చర్ల మండలంలో సంబరాలు

చర్ల ప్రభాతవార్త:

కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించిన సందర్భంగా చర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గా ప్రసాద్ చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించి, బాణా సంచ పేల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజార్టీ ఇచ్చిన కర్ణాటక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చన కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం శుభపరిణామమనం అన్నారు. ఈ ఏడాది ఆఖరిలో తెలంగాణ రాష్ట్రంలోఓ జరిగే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దక్షిణ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గీద కోదండ రామయ్య, లింగాపురం సర్పంచ్ సరియం రాధా, కొత్తపల్లి సర్పంచ్ రాంబాబు, చీమకుర్తి భద్రం, సుందరి సురేష్, కోడిరెక్కల వెంకట్, రూంజా రాజా, ఆవుల పుల్లారావు, రాము, రాకేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, వికాస్, సాగర్ సాయినాథ్, చందు సత్తిబాబు, ప్రశాంత్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం గెలిచింది

**-తెలంగాణలోనూ కాంగ్రెస్ గెలుపు తథ్యం**

**-పార్టీ శ్రేణుల్లో నూతనత్తేజం నింపిన కర్ణాటక గెలుపు**

**-ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

కర్ణాటక గెలుపుతో ప్రజాస్వామ్యం గెలిచిందని, ఇది అన్నా చెల్లెలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సాధించిన విజయమని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపును పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం విజయోత్సవ ర్యాలీ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. దేశం మార్పు కోరుకుటుందని కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో నిరూపణ అయిందని అన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన దేశంలో



కాంగ్రెస్ అధికారంలోకి రానున్నదని అన్నారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ విజయోత్సవాల పరంపర కొనసాగుతున్నదని అన్నారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలతోపాటు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ మిజోరాం రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ విజయభావుట ఎగరవేయ నున్నదని ధీమా వ్యక్తం చేశారు. 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు నడుం బిగించాలని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన జోడో యాత్ర స్ఫూర్తితో కేసీఆర్‌ను గద్దె దింపి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కలలుగన్న రాజన్న రాజ్యంతో పాటు సోనియమ్మ ఆకాంక్షించిన అసలు సిసలైన బంగారు తెలంగాణను సాధిస్తామని అన్నారు. అనంతరం కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు మిఠాయిలు పంచిపెట్టి, కాంగ్రెస్ కార్యాలయం నుండి జీవీ మాల్ మీదుగా వినోద థియేటర్ రోడ్డులో పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలా నాయకత్వం వర్ధిలాలి అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, మిక్కిలినేని నరేందర్, బానోత్ బాలాజీ నాయక్, కామేపల్లి జెడ్పిటిసి బానోత్‌వెంకట ప్రవీణ్‌నాయక్, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, నగర మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్, నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్‌నాయక్, నగర సేవాదళ్ అధ్యక్షులు ఎస్‌డి గౌడ్, జహీర్, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి, అశోక్, కళింగ కనకరాజు, నాగటి చంద్రం, కొట్టేముక్కల నాగేశ్వరావు, మద్దినేని రమేష్, కిలారి అనిల్, దొడ్డా ప్రవీణ్, భోజడ్ల సత్యనారాయణ, గడ్డం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




## సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 44, 45వ డివిజన్‌లో శనివారం సుడా నిధులు రూ.40లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు నిర్మాణ పనులకు ఖమ్మం నగర మేయర్ పునుకోల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పాలెపు విజయ వెంకటరమణ, బుడిగం శ్రీనివాస్‌రావు, నాయకులు శ్రీను, విజయ్, దామోదర్‌రెడ్డి, శ్రీజ, పద్మ, రమణ, జానీ, కోటి, మోమిన్, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి.స్వరూపరాణి, వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం పట్ల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తెల్లం నరేష్ ఆధ్వర్యంలో శనివారం విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. దుమ్ముగూడెం మండలం కేంద్రం, లక్ష్మీనగరం గ్రామంలో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండాలు పట్టుకుని బైక్ ర్యాలీ నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. బిజేపీ పతకం మొదలైందని, ప్రజలు ఆ పార్టీని నమ్మే పరిస్థితి లేదని, తెలంగాణ రాష్ట్రంలో కూడా బీఆర్ఎస్‌ను ప్రజలు ఎన్నికల్లో ఓడించి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారు. ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఉబ్బా వేణు, పిలకా వెంకటరమణారెడ్డి, కొర్సా రాఘవ, పాయం తిరుపతిరావు, గుమ్మడి శ్రీను, ఉబ్బా సంపత్, కణితి సమ్మయ్య, గౌరారపు సతీష్, మహిళా నాయకురాలు రూపాదేవీ, ఉబ్బా బాలకృష్ణ, చిన్నబాబు, దుర్గప్రసాద్, వేణు, తదితరులు పాల్గొన్నారు.






## కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

*అశ్వాపురం,మే13,ప్రభాతవార్త.*



కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజారిటీ సాధించడంతో శనివారం మండలకేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు.బాణసంచా కాల్చి,మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ మతవిద్వేష ప్రసంగాలను కర్ణాటక ప్రజలు తిపి ్కొట్టారని,రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దుచేయడంలో బీజేపీ కీలకపాత్ర పోషించిందని,అదాని స్కాం గురించి లోక్‌సభలో ప్రతిపక్షసభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పకపోవడం,అన్ని ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేయడంలాంటి ఘటనలను గుర్తించిన కన్నడీలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు.రాబోయే ఎన్నికలలో తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం తథ్యమన్నారు. పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,బచ్చు వెంకటరమణ, తూము వీరరాఘవులు,మానాది సైదులు,బొల్లినేని సురేష్,సబ్కా వీరయ్య, రావిడి సంభారెడ్డి,ఎస్‌కే మోసిన్,కదారి రవి,బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ట్రాలీ ఆటో

### -యువకుడు మృతి

*మణుగూరు క్రైమ్,మే 13 ప్రభాతవార్త:*

ద్విచక్ర వాహనాన్ని ట్రాలీ ఆటో ఢీ కొన్న ఘటనలో యువకుడు మృతి చెందాడు..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏడుళ్ళ బయ్యారం గ్రామానికి చెందిన ఈటూరి ప్రకాష్‌రెడ్డి (23) శనివారం తన ద్విచక్రవాహనంపై మణుగూరు తన పిన్ని వద్దకు వచ్చి తిరుగు ప్రయాణంలో బయ్యారం ఇంటికి వెళుతున్న క్రమంలో విజయనగరం సమీపంలో ట్రాలీ ఆటో అతివేగంగా వెనుక నుండి ద్విచక్రవాహనాన్ని ఢీ కొంది. ఈ ప్రమాదంలో ప్రకాష్‌రెడ్డికి తీవ్రగాయాలు కాగా.. పరిస్థితి విషమంగా ఉండటంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో ప్రకాష్‌రెడ్డి మృతిచెందాడు. మృతుడు వరంగల్‌లో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయిని మృతి

*మణుగూరు రూరల్,మే 13 ప్రభాతవార్త:*

మణుగూరు మున్సిపాలి కొత్త కొండాపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయిని కోడి నాగమణి(33) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే రేగాకాంతారావు సతీమణి సుధారాణి,ఐఎఫ్ టియూ నాయకులు నాసర్‌పాష,ప్రసాద్,నందం ఈశ్వరరావు,కాటి నాగేశ్వరరావు,గిరిజన సంఘాల నాయకులు, పార్టీల నాయకులు మృతురాలి గ్రామం చేరుకుని నాగమణి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో నిజమైన సంతృప్తి..

### - దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్

*మణుగూరు రూరల్,మే 13 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ సేవలు కొనసాగిస్తున్నారు. శివకామేశ్వరి గ్రూప్స్(దోసపాటి బ్రదర్స్) మండల కేంద్రంలోని సాంబాయిగూడెం గ్రామంలో గురువారం అకాల వర్షం గాలిదుమారానికి 5ఇండ్ల పైకప్పులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. నిరాశ్రయులైన కుటుంబాలకు మేముఉన్నామంటూ దోసపాటి బ్రదర్స్ నాగేశ్వరరావు చేతుల మీదుగా ఒక్కో కుటుంబానికి రూ.2వేల చొప్పున రూ.10వేలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో నిజమైన సంతృప్తి ఉంటుందన్నారు. రంగారావు ట్రస్ట్ ద్వారా అనేక సేవా,సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

## దీక్ష శిబిరం టెంట్‌లో సొమ్మసిల్లి పడిన వివోఏ

*మణుగూరు రూరల్,మే 13 ప్రభాతవార్త:*



గత 27 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలంటూ మణుగూరు మండల పరిషత్ కార్యాలయం ముందు మండుటెండలో నిరవధిక సమ్మె చేస్తున్న ఐకేపి వీవోఏలు శనివారం ఒ వివోఏ ఎండ తీవ్రతకు శిబిరంలో సొమ్మసిల్లి పోవడంతో తోటి వీవోఏలు ఓఆర్ఎస్ ప్యాకెట్లు తాగించారు. ఈ సందర్బంగా వివోఏల జిల్లా సెక్రటరీ శ్రీనుగోపాల్ మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా ఎండలో సమ్మె చేస్తున్న సంబంధిత అదికారులు,ప్రజాప్రతినిధులు పట్టీంచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని లేని పక్షంలో కలిసి వచ్చే కార్మిక సంఘాలతో పోరాటాన్ని ఉదృత్తం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సులోచన, నఫీజా, పద్మ, రోజా,భారతి,చాందిని,నరేష్,సీత,ప్రమీల వివోఏలు పాల్గొన్నారు.

## కర్ణాటకలో గెలుపుతో కాంగ్రెస్ నాయకుల్లో జోష్

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం ఘన విజయం సాదిండంతో కరకగూడెం మండల కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల్లో కొత్త జోష్ వచ్చింది. మండల అద్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆద్వర్యంలో కరకగూడెం సెంటర్‌లో బాంబులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గెలుపు కర్ణటకకు మాత్రమే పరిమీతం కాదని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇవే ఫలితాలు పునరావృత్తం కాబోతున్నాయని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు మార్పు మొదలైంది

*మణుగూరు రూరల్,మే 13 ప్రభాతవార్త:*



కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందిన నేపథ్యంలో మణుగూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మండల అధ్యక్షులు గురిజాల గోపి ఆధ్వర్యంలో బానసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ప్రజల్లో మార్పు మొదలైయిందని బిజెపి,బిఆర్ఎస్ పార్టీల పతనం కాయమని అధ్యక్షులు గురిజాల గోపి అన్నారు. దేశంలో అవినీతి రాజ్యమేలుతుందని నిత్యావసర ధరలు సామాన్యులకు చుక్కలు చూపించారని ప్రజలు విసిగి వేసారి బిజెపి ప్రభుత్వంపై విరక్తితో ఓడించారని..కాంగ్రెస్ పార్టీ వల్ల అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. లక్ష్మణ్, నూరుద్దీన్, షరీఫ్ పాపారావు,సాంబశివరావు,కిషన్ నాయక్, మాదవరెడ్డి పాల్గొన్నారు.

## ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పట్టణ కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి, మే13, ప్రభాతవార్త*

భారత మహిళా సమాఖ్య పట్టణ కమిటీ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. భూపాలపల్లి పట్టణంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో శనివారం పట్టణ మహాసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షురాలిగా పుప్పాల వనిత, కార్యదర్శిగా పొనగంటి లావణ్య, ఉపాధ్యక్షురాలిగా గొట్టే సుమలత, సహాయ కార్యదర్శిగా ఆకునూరి మమత, పెద్దమాముల సంధ్య, పల్లెర్ల రజిత, కోశాధికారిగా పోతుగంటి స్వప్నతో పాటు మొత్తం 41 మంది కార్యవర్గంను ఎన్నుకున్నారు.

## ఫోటో జర్నలిస్టులకు ఘన సన్మానం

*భూపాలపల్లి, మే13, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నాయకులను శనివారం పట్టణంలో స్థానిక జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు జాలిగం రాజు, ఉపాద్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి బండ మోహన్, సహాయ కార్యదర్శి దండుగుల అశోక్, కోశాధికారి కారుకూరి సతీష్‌లను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సామల శ్రీనివాస్, జల్ది రమేష్, బెల్లం తిరుపతి, మంతెన సమ్మయ్య, ఎడ్ల సంతోష్, పసుపుల రాజు, అంబాల సంపత్, అడ్డగట్ల శ్రీధర్, కడపాక రవి, రజనీకాంత్, నరేందర్, పవన్, ప్రణయ్ పాల్గొన్నారు.

## కర్ణాటకలో విజయంతో కాంగ్రెస్ సంబరాలు

*భూపాలపల్లి, మే13, ప్రభాతవార్త*

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని, వచ్చే డిసెంబర్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఇటువటి ఫలితాలు వస్తాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భూపాలపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద శనివారం కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వీట్లు పంచి బాణసంచా పేల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్వేష పూరిత రాజకీయాలకు కర్ణాటక ప్రజలు చరమగీతం పాడారని, రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని అన్నారు. టీపీసీసీ సభ్యుడు చల్లూరి మదు, నాయకులు పసునూటి రాజేందర్, అజ్మీర జంపయ్య, వెంపటి భువనసుందర్, బట్టు కర్ణాకర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, బుర్ర కోంరయ్య, బేతెల్లి మధుకర్‌రెడ్డి, పొనగంటి శ్రీనివాస్, బౌతు రాకేష్, కాగితోజు రమణాచారి, పిప్పాల రాజేందర్, అర్జున్, మహేందర్, రజనీకాంత్, రంజిత్, హఫీజ్, వెంకియాదవ్, సతీష్, నానీ పాల్గొన్నారు.



# ఇల్లెందులో కాంగ్రెస్ నాయకుల సంబురాలు

**ఇల్లెందు, ప్రభాతవార్త :** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా ఇల్లెందు పట్టణంలో శనివారం స్థానిక రాజీవ్‌భవన్ వద్ద విజయోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ నాయకులు డాక్టర్ జి.రవి ఆధ్వర్యంలో గోవింద్ సెంటర్ నుంచి రాజీవ్‌భవన్ వరకు ర్యా నిర్వహించి బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.రవి మాట్లాడుతూ ఈ విజయం ముమ్మాటికి రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర వల్లే సాధ్యమైందని కొనియాడారు. కర్ణాటక రాష్ట్ర ప్రజలు 40 శాతం కమీషన్ బీజేపీ ప్రభుత్వాన్ని



ఇంటికి సాగనంపినందుకు అభినందించారు. ఘనవిజయానికి పాటుపడిన కేపీసీసీ చీఫ్ డీకే శివకుమార్, మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధంగా తెలంగాణలో కూడా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క నాయకత్వంలో ప్రజలు నిరంకుశ, అప్రజాస్వామిక, అవినీతి పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ ప్రకటించిన రైతు, నిరుద్యోగ డిక్లరేషన్‌ను, రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని గడపగడపకు చేరే విధంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బాణాల శ్రీనివాసరావు, పసిక తిరుమల్, మాజీ కౌన్సిలర్ దారావత్ కృష్ణ, బీఎన్ గోపాల్, కమల, ఆనంద్, అరవిందస్వామి, ఎండి ఇబ్రహీం, సూరజ్, వర్మ, ఖాదర్‌బాబు, సత్యనారాయణ, రవి, లక్ష్మణ్, నరేష్, ఖాసీం, రంజాన్, శ్రీను, ఏకాంక్ష్, అశోక్, హరికిరణ్, జమీర్, నవీన్, నరేష్, ఆసిఫ్, అంజయ్య, సత్యం, ప్రసాదలు పాల్గొన్నారు.

## జేపీఎస్ ఓపీఎస్ సమస్యలు పరిష్కరించాలి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో 12 వేల మంది జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు గత 15 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వ వారి సమస్య పరిష్కరించడంలో విఫలం అయిందని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.సీతారామయ్య అన్నారు. ఇల్లెందులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాత పూర్వకంగా వారికి ఇచ్చిన హామీ మేరకు పంచాయతీ కార్యదర్శులు పర్మినెంట్ చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్నారని తెలిపారు. సమ్మె నివారణకు చర్యలు తీసుకోక పోగా మరింత రెచ్చగొట్టే పద్ధతిలో ప్రభుత్వం వ్యవహరిస్తుందని, బెదిరించి లొంగ తీసుకోవాలని చేస్తున్న పద్ధతులు అహంకార పూరితమని, చట్ట వ్యతిరేకమని ఆయన అన్నారు. ప్రభుత్వ అధికారుల తప్పుడు వైఖరితో పంచాయతీ కార్యదర్శి బైరి సోని వరంగల్ జిల్లాలో ఆత్మహత్య చేసుకుందని విమర్శించారు. సోని ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆమె కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం చెల్లించాలని, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 2019లో ప్రభుత్వం రాసిచ్చిన ప్రకారం 12 వేల మంది జూనియర్, అవుట్ సోర్సింగ్ కార్యదర్శులను సమస్యను వెంటనే పరిష్కరించి పర్మినెంట్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.






## ఆత్మీయ సమ్మేళనానికి మంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు నియోజకవర్గం గార్ల మండలంలో ఈనెల 19న నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. మహబూబాబాద్ మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసిన ఆత్మీయ సమేళనఆనికి విచ్చేసి నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయాల్సిందిగా కోరారు. ఎమ్మెల్యే వెంట గార్ల మండల నాయకులు లింగాల ఉమేష్, పానుగంటి రాధాకృష్ణ, శీలంశెట్టి రమేష్, రాములు, వెంకటేశ్‌లు పాల్గొన్నారు.

## మంచి నీటి సమస్యను పరిష్కరించాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని సంపత్‌నగర్ గ్రామంలో ఏర్పడిన మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసి టేకులపల్లి మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు,ఎట్టి నరసింహరావు, గుగులోత్ రాంచందర్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గత 20 రోజులుగా సంపత్‌నగర్‌లోని హాస్టల్ కాలనీలోని బోరు పనిచేయకపోవడంతో మంచినీటికి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ మంచినీరు కూడా సరఫరా కాకపోవడంతో స్థానిక ప్రజలు కిలోమీటర్ దూరంలో ఉన్న వాగులోని చెలిమలు తీసుకొని మంచినీటిని తీసుకురావల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు. స్థానిక సర్పంచ్, గ్రామ పంచాయతీ సెక్రటరి, సంబంధిత అధికారులు స్పందించకపోవడం వల్ల మంచినీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే స్థానికంగా ఉన్న చేతిపంపును మరమ్మతులు చేయించాలని, మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వజ్జ నాగమణి, రాచకొండ భూషమ్మ, మలికంటి ముత్తమ్మ, విజయకుమారి, వజ్జా సరోజన, జోగ సావిత్రి, యాసనాగమ్మ, ఉపేంద్ర, గిరిగ అరుణ, సుభద్ర, రజిత తదితరులు పాల్గొన్నారు.

## హరిప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు నియోజకవర్గ నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ టెలి సర్వీస్ సహకారంతో ఈనెల 15న జాబ్‌మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 15న ఉదయం 10 గంటలకు జాబ్‌మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. జాబ్‌మేళాలో ఏదో తరగతి చదివిన వారి నుంచి పై చదువులు చదివిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశం లక్ష్యంగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎస్ టెలి సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ ఏలూరి రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, బీఆర్ఎస్ ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, 11వ వార్డు కౌన్సిలర్ జేకే శ్రీను, పట్టణ ఉపాధ్యక్షుడు పెండ్యాల హరికృష్ణ, 3వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు, డీసీసీబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే హరిప్రియ

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ పంచాయతీలో భూక్య వీరన్న, కాళీ, మాలోత్ దేవ్‌సింగ్,కుమారి ల కుమారుడి, కుమార్తె వివాహ వేడుకల్లో ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్ పాల్గొన్ని వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట స్థానిక సర్పంచ్ మాలోత్ సురేందర్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు వరప్రసాద్, బానోత్ రామనాయక్, భీమల సత్యనారాయణ, బానోత్ కిషన్‌నాయక్, రవి, నాగేందర్, కృష్ణనాయక్, కుమ్మరి కిరణ్ తదితరులు ఉన్నారు.

## విజయోత్సవ సంబురాలు



**టేకులపల్లి, ప్రభాతవార్త:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక ఘనవిజయం సాధించడంతో మండల కేంద్రంలో విజయోత్సవ సంబురాలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య దేవానాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు జరుపుకున్నారు. అనంతరం బాణాసంచా కాల్చి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ విజయం ముమ్మాటికి రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్‌జోడో పాదయాత్ర వలే సిద్ధించిందని జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్‌రావు,భూక్య దళ్‌సింగ్‌నాయక్‌లు తెలిపారు. ఇంతటి ఘనవిజయానికి పాటుపడిన కెపిసిసి చీఫ్ డీకే శివకుమార్, కర్ణాటక సీఎల్పి నేత సిద్ద రామయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదేవిధంగా తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి,సీఎల్పీనేత భట్టి విక్రమార్క నాయకత్వంలో ప్రజలు నిరంకుశ అప్రజాస్వామిక అవినీతి పరిపాలన సాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్య చంద్రకళ, భూక్య రవీందర్‌సింగ్, దంతోజు నవీన్‌కుమార్, రసమల్ల నర్సయ్య, బెల్లం ప్రకాష్, ఈసం ప్రసాద్, లవ్‌కుమార్, భూక్య ధర్మ, లక్ష్మణ్, గుండా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## 15 నుంచి సీఎం కప్ 2023 క్రీడా పోటీలు

**టేకులపల్లి, ప్రభాతవార్త:** ఈ నెల 15 నుండి 17 వరకు మండల స్థాయి ముఖ్యమంత్రి కప్ 2023 అథ్లెటిక్స్,ఫుడ్‌బాల్, వాలీబాల్,కోకో క్రీడా పోటీలు మండలంలోని హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించబడునని ఎంపీడీవో కే. వీరబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాలు వయస్సు కలిగిన వారు పోటీల్లో పాల్గొనెందుకు అర్హులని, మండల స్థాయి సీఎం కప్ క్రీడల్లో యువతీయువకులు పాల్గొన్నాలని పిలుపు నిచ్చారు.ఆసక్తి గల క్రీడాకారులు నేడు సాయంత్రం 5గంటలలోపు పిఈటి నరేష్ :సెల్ :9951274678కు సంప్రదించి నమోదు చేసుకోవాలని

## నేడు జరిగే ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయండి

**టేకులపల్లి, ప్రభాతవార్త:** నేడు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలో జరిగే ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షకార్యదర్శి బొమ్మెర వరప్రసాద్,బోడ బాలునాయక్‌లు పిలుపు నిచ్చారు. ఉదయం 9గంటలకు భారీ ర్యాలీ అనంతరం ఆత్మీయ సమేళనం ఉంటుందని మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు సంబంధించిన మండల కమిటీ, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటి డైరెక్టర్లు, గ్రామశాఖ , బూత్ ఇంచార్జీలు,బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, మండల బీఆర్ఎస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# పేటలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో మండల కేంద్రం అశ్వారావుపేటలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. ప్రధాన సెంటర్‌లో బాణసంచా కాల్చుతూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేష్ట సత్యనారాయణ చౌదరి, సుంకవల్లి వీరభద్రరావు, దాసరి నాగేందర్, బత్తిన పార్థసారధి, రాంబాబు, బండారు శ్రీనివాసరావు, రామారావు, పోషి, ఉదయ్‌కుమార్, సత్యనారాయణ, మోహన్, చిట్టియ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి ఆధ్వర్యంలో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించడం పట్ల సంబురాలు చేశారు. స్వీట్లు తినిపించుకొని బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ తెలంగాణ



రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఇదే విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె బాబ, ఉప్పల రాజశేఖర్, కొప్పుల శ్రీను, మణికంఠ, యాకూబ్, రమేష్, దుర్గయ్య, సహదేవుడు, ప్రబాకర్, రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద:

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కర్ణాటలో బిజెపిపై కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల కేక్ కట్ చేసి సంబురాలు చేశారు. ఈక్రమంలో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో



వైఎస్ఆర్ విగ్రహం వద్ద బాణసంచా కాల్చారు. అనంతరం మొగళ్ళను చెన్నకేశవరావు మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుతో బిజెపి పతనం మొదలైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె పాషా, వేముల భారతి, సత్యవరపు తిరుమల, మేక అమర్‌నాద్, తగరం రాజేష్, ప్రతాప్, బాలగంగాధర్, రమాదేవి, వజ్రమ్మ, అంజి, అక్రమ్, జగన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పతనం మొదలైంది : వనమా గాంధీ



*అన్నపురెడ్డిపల్లి, మే 13, ప్రభాతవార్త*

బిజెపి, బిఆర్‌యస్ పతనం మొదలైందని, భారీ మెజారిటీతో కర్నాటకలో వచ్చిన ఫలితాలే దానికినిదర్శనమని కాంగ్రేస్ మండల అధ్యక్షులు వనమా గాంధీ అన్నారు. శనివారం కర్నాటక రాష్ట్రంలో కాంగ్రేస్ భారీ మెజారిటీ సాధించిన సందర్భంగా మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆద్వర్యంలో నియోజకవర్గ కాంగ్రేస్ నాయకులుదారబోయిన రమేష్, కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, ప్రధాన సెంటర్లో బాణా సంచాకాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవచ్చే ఎన్నికలలో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని, రాహుల్‌గాంధీ ప్రధాని అవ్వటంఖాయమని, కాంగ్రేస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైనఓబిసి మండలాధ్యక్షులు దావా వెంకట్రామయ్యను, మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ అహ్మద్‌లను సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దోసపాటి రాంబాబు, చల్లా పుల్లయ్య,ప్రసాద్, వెంకటేశ్వర్లు, రామచంద్రం, కోటేశ్వరరావు, గోళ్లముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు : జేసి



*అన్నపురెడ్డిపల్లి, మే 13, ప్రభాతవార్త*

రైతులు దళారును నమ్మి మోసపోవద్దని, ఆఖరి గింజవరకు ధాన్యం కొనుగోలు చేయటం జరుగుతుందనిజిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల పరిధిలోని గుంపెన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించినపంటకు గిట్టుబాటు ధరకల్పించి, ఎగుమతి అయిన కొద్ది రోజులలోనే నేరుగా రైతుల ఖాతాలలో నగదు జమఅయ్యేలా చూస్తున్నామని, రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. ఈయన వెంట సొసైటీ చైర్మన్ సుధాకరరావు, సిఇఓ వెంకటేశ్వర్లు, రైతులు ఉన్నారు.

## కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చారిత్రక విజయం



*దమ్మపేట, మే 13 ప్రభాతవార్త:*

కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు తాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయం పురస్కరించుకొని మండల కేంద్రం దమ్మపేటలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని సంబురాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విజయం ముమ్మాటికి రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర వల్లే సిద్ధించిందని అన్నారు. కర్ణాటక ప్రజలు దాదాపు బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపారని అన్నారు. ఇదే విధంగా తెలంగాణలో కూడా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇతర నాయకుల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిత్తలూరి వెంకట రామారావు, మాజీ ఎంపిపి పానుగంటి సత్యం, చిన్నంశెట్టి చిట్టిబాబు, పగడాల కృష్ణ, ప్రసాద్, శంకర్, మురహరి రాంబాబు, గడ్డిపాటి సత్యం, తిరుమల కృష్ణ, గట్ల సర్వేశ్వరావు, హరిబాబు, సుబ్బారావు, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన సెక్రటరీని అభినందించిన ఎంపిపి

*అశ్వారావుపేట రూరల్, మే 13 ప్రభాతవార్త:*



సమ్మె విరమించుకొని తిరిగి శనివారం విధుల్లో చేరిన ఆసుపాక పంచాయతీ కార్యదర్శి మోతీలాల్‌ను స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గత 15 రోజులుగా రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులు వారి యొక్క ఉద్యోగ క్రమబద్దీకరణ కోసం సమ్మె చేస్తున్నారని అన్నారు. అయితే ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను తప్పకుండా రెగ్యులైజేషన్ చేస్తానని గతంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే అని కాని పంచాయతీ రాజ్ మినిస్టర్‌తో గాని, ప్రభుత్వంతో గాని ఎటువంటి చర్చలు జరపకుండా ఇలా సమ్మె చేయడం సరికాదని అన్నారు. అతి త్వరలోనే ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను రెగ్యులైజేషన్ చేస్తుందని కావున ప్రతీ ఒక్క కార్యదర్శి మీ సమ్మెను విరమించి విధుల్లో చేరాలని కోరారు. ఈ క్రమంలో విధుల్లో చేరిన మోతీలాల్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంపిఓ సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.




## నేడు హనుమాన్ శోభాయాత్ర

*అశ్వారావుపేట రూరల్, మే 13 ప్రభాతవార్త:*



హనుమత్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని హనుమాన్ సేన అశ్వారావుపేట ఆధ్వర్యంలో నేడు అనగా ఆదివారం పట్టణంలోని హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని కమిటీ పేర్కొంది. ఆదివారం ఉదయం 8గంటల నుండి పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర గల దాసాంజనేయ స్వామి దేవాలయం నుండి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు. కావున ఈ బైక్ ర్యాలీలో వివిధ హిందు సంస్థలు, హిందు బంధువులు, యువతీ, యువకులు హనుమాన్ భక్తులు వేలాదిగా పాల్గొని హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయాలని కోరారు.

**నేడు అన్నదానం:** పట్టణ సమీప నందమూరి నగర్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో హనుమజ్జయంతి ఉత్సవం పురస్కరించుకొని భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో ఆలయం వద్ద స్వామివారికి తెల్లవారుజామునుండి పంచామృతాలతో, పండ్ల రసాలతో అభిషేకాలు, 11బస్తాల బియ్యంతో అన్నాభిషేకం జరుగుతుందని కావున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

## 27వ రోజుకు చేరిన గ్రామ దీపికల సమ్మె



*అశ్వారావుపేట రూరల్, మే 13 ప్రభాతవార్త:*

పలు న్యాయమైన కోర్కెలు తీర్చాలని డిమాండ్ చేస్తూ ఐకెపి గ్రామ దీపికలు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం నాటికి 27వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో స్థానిక పాత మండల పరిషత్ కార్యాలయం వద్ద సమె మ్మ చేస్తున్న విఓఎల సమ్మె శిబిరాన్ని కంగ్రెస్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, ఎంపిటిసిలు సత్యవరపు తిరుమల, వేముల భారతి, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె పాషా, బూసి పాండు తదితరులు సందర్శించి వారికి మద్దతు తెలిపారు. విఓఎలకు కనీస వేతనం రూ.26వేలు, ఉద్యోగ బద్రత, ఐడి కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ దీపికలు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయం వద్ద హనుమాన్ వేడుకలు

*దమ్మపేట, మే 13 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో గల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద నేడు(ఆదివారం) హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ ఓ ప్రకటనలో పేర్కొంది. వేణుగోపాల స్వామి ఆలయంలో గల ఆంజనేయ స్వామి గుడివద్ద ఉదయం 8గంటలకు స్వామివారికి భోగిపండ్ల కార్యక్రమం అనంతరం నవరసాల పళ్ళతో అభిషేకం, స్వామివారికి అలంకరణ తరువాత 108సార్లు హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కావున హనుమాత్ భక్తులందరూ పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ విజయంపై సంబరాలు

*కురవి, మే13, ప్రభాతవార్త*

కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ భారీ విజయంతో మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు నారాయణ రాజేందర్‌కుమార్ మాట్లాడుతూ.. కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ విజయం బిజెపికి చెంపపెట్టులాంటిదన్నారు. ఎన్నికల్లో గెలువడానికి కుల,మతాల్లో చిచ్చుపెడుతు పబ్బం గడుపుకుంటున్న బిజెపిని ప్రజలు విస్మరిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇదేతరహాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాదిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరభద్రంగౌడ్, రజనికాంత్, రవినాయక్, తాట్యతండా గ్రామపార్టీ అధ్యక్షుడు రమేష్‌నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు దేశ రాజకీయాల్లో కొత్త మలుపు



వైరా, మే13,ప్రభాతవార్త:
కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుబిని మ్రోగించడం పట్ల టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు హర్షం వ్యక్తం చేశారు. దేశం మొత్తం కర్ణాటక వైపు చూస్తున్న నేపద్యంలో కర్ణాటక ప్రజలు బిజెపి పార్టీకి చంపపెట్టుగా తీర్పునిచ్చారని కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు దేశ రాజకీయాల్లో కొత్త మలుపు అని, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, కర్ణాటక ఎన్నికల్లో చేసిన ప్రచారం వల్లే కాంగ్రెస్ పార్టీ విజయం సాధ్యమైందని, రానున్న తెలంగాణ ఎన్నికల్లో కూడా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్‌ఖర్గే, పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకొచ్చేందుకు ఈ ఎన్నికలు దోహదపడతాయని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ మరింత ఉత్సాహంతో పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం వైరా క్రాస్ రోడ్డులో బాణసంచా పేల్చి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, రేచర్ల నాగేశ్వరరావు, పాణ్యం భాస్కర్, గుత్తికొండ వీరబాబు, యామాల కిరణ్, అంబడిపూడి నాగరాజు, గుత్తికొండ ప్రవీణ్, కంభంపాటి సత్యనారాయణ, షేక్ మోషన్త తదితరులు పాల్గొన్నారు.

## సాల్మన్‌రాజుకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

కామేపల్లి, మే 13 ప్రభాతవార్త:



యునైటెడ్ క్రిస్టియన్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్‌లో జనరల్ సెక్రటరీగా కొనసాగుతున్న గోనే సాల్మన్ రాజుకు గవర్నర్ కోటాలో క్రిస్టియన్ ఎమ్మెల్సీ పదవిని ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పాస్టర్లు, క్రైస్తవ సోదరులు విజ్ఞప్తి చేశారు. కామేపల్లి మండలం ముచ్చర్ల ఇమ్మానేయేలు ప్రార్దన మందిరంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ అధ్యక్షతన శనివారం నిర్వహించిన జిల్లాలోనే 7 మండలాల స్థాయి పాస్టర్ల ఫెలోషిప్ అధ్యక్షుల సమావేశం కోరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గోనె సాల్మన్ రాజు 33జిల్లాలో ప్రతి జిల్లాకు పాదయాత్ర చేసి క్రైస్తవుల ఐక్యతకు కృషి చేశారని, ఎమ్మెల్సీ పదవి ఇచ్చినట్లయితే క్రైస్తవులకు మంచి జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పాస్టర్లు జాన్ ఎబినేజర్, జాన్‌పాల్, జాన్సన్, సుదర్శనం, ఆనందరావు, ఆనంద్‌కుమార్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ లూసీ

కామేపల్లి, మే 13 ప్రభాతవార్త :
కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ గ్రామంలో వెంకటలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో చంద్రగాని లక్ష్మయ్య లక్ష్మీ దంపతుల కుమారుడు గోవిందరావు శ్రీవాణి వివాహ మహోత్స వానికి శనివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వైకుంఠం మృతి తీరని లోటు

కామేపల్లి, మే 13 ప్రభాతవార్త: దేశగాని వైకుంఠం మృతి తీరని లోటు అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వైకుంఠం దశదిన కార్యక్రమంలో శనివారం గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, జడ్పీటీసీ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్, లింగాల ఎంపీటీసీ రామిరెడ్డి జగన్నాథరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, కొత్త లింగాల గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకుమళ్ళ బుచ్చయ్య, యువజన కాంగ్రెస్ నాయకుడు దేవుళ్ళ రామకృష్ణ, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ భూక్యా రామచంద్రనాయక్, కాంగ్రెస్ నాయకులు వీరయ్య, రమేష్, విజయ్, యువజన నాయకులు మాలోత్ ప్రేమ్, లావుడ్యా వినోద్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి మొగ్గు చూపుతున్న ప్రజలు



కారేపల్లి, ప్రభాతవార్త, మే 13
కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ చారిత్రాత్మక ఘనవిజయం సాదించిన క్రమంలో శనివారం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల ఆద్వర్యంలో నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్బంగా స్తానిక బస్టాండ్ సెంటర్ నుండి పోలీసు స్టేషన్ ద్వారా సినిమా హాల్ సెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ సెంటర్ వద్ద బాణాసంచా కాల్చి స్వీట్లను పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రాహుల్‌గాంధీ నిర్వహించిన బారత్‌జోడో పాదయాత్ర వల్లే కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించిందన్నారు. కర్నాటక ప్రజలు 40 శాతం కమీషన్ బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపారని ఈ విజయానికి పాటుపడిన కెపిసిసి డికె శివకుమార్ సిఎల్‌పి నేత సిద్దరామయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో ఇదే తరహాలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రానుందని ఆశాబావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్ మణియార్, దారావత్ భద్రునాయక్, ఓంబూబ్, గడ్డం వెంకటేశ్వర్లు, తారాచంద్, తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన నలుగురు కార్యదర్శులు

కారేపల్లి, ప్రభాతవార్త, మే 13
రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న సమ్మె శనివారంకు 15వ రోజుకు చేరుకుంది రాష్ట్ర ప్రభుత్వం శనివారం మధ్యాహ్నం వరకు విధుల్లో చేరాలన్న ఆదేశంతో నలుగురు కార్యదర్శులు విదుల్లో చేరారు. కొమ్ముగూడెం కార్యదర్శి భాస్కర్, సీతారాంపురం కార్యదర్శి ఉషారాణి, పాటిమిదగుంపు కార్యదర్శి రాఘవేంద్ర, టేకులగూడెం కార్యదర్శి రాంబాబులు విధుల్లో చేరినట్లు ఎంపిడివో చంద్రశేఖర్ తెలిపారు. నాలుగు సంవత్సరాలు ప్రొభిషనరీ పీరియడ్ ముగిసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగుల్యలర్ చేయాలని కోరుతూ 15 రోజులుగా కార్యదర్శులు నిరవదికసమ్మె కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించి విదుల్లో చేరాలని ఎంపిడివో కోరారు

## కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

కారేపల్లి, ప్రభాతవార్త, మే 13



సింగరేణి మండలం యూత్ కాంగ్రెస్ ఎస్‌సి సెల్ అధ్యక్షులు మేదర టోనీ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. కర్నాటకలో కాంగ్రెస్ సంపూర్ణ విజయం సాదించటం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ రంగులుపూసుకుని బస్టాండ్ సెంటర్ వద్ద బాణాసంచా కాల్సిస్వీట్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ యువజన నాయకులు దారావత్ వినోద్ మాట్లాడుతూ కర్నాటక ఎన్నికల్లో ప్రజలు బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పి కాంగ్రెస్‌కు తిరుగలేని మెజారిటీ అందించారన్నారు. ఇటీవల రాహుల్ గాంధీ, ఇతర నాయకులపై బిజెపి కక్ష పూరిత విదానాలను అనుసరించటం వల్ల యువతలో తీవ్ర వ్యతిరేకత నెలకొందని ఈ ఎన్నికలు రుజువుచేసిందని చెప్పారు తెలంగాణలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించటంలో విఫలమైన బిఆర్ఎస్ ప్రభుత్వానికి అధోగతి పడుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో గుగులోతు నాగవేణి, సొసైటీ డైరక్టర్ హీరాలాల్, గుగులోతు భీముడు, గాంధీ, కడియాల సుధాకర్, పాల్గొన్నారు.






## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

కారేపల్లి, ప్రభాతవార్త, మే 13



పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్‌మేళాను మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐపుష్పాల రామారావు తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 21న ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో నిర్వహించే మెగా జాబ్‌మేళాలో పలు ప్రవైటు కార్పొరేట్‌లలో ఉపాది ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించాలనే ఆలోచనతో ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన యువతి యువకులు స్తానిక పోలీస్ స్టేషన్‌లో ఈనెల 18లోగా వివరాలను సమర్పించాలన్నారు. అనేక కంపెనీలు వస్తున్నందున అభ్యర్దులు 10 రెస్యూమ్ ఫైల్స్ తయారుచేసుకుని రావాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి భరోసా కల్పించిన ఎంపి



కారేపల్లి, ప్రభాతవార్త, మే 13
సింగరేణి మండలం చీమలపాడు గ్యాస్ పేలుడు సంఘటనలో గాయాల పాలై వైద్యచికిత్స పొందుతున్న కారేపల్లి మండలానికి చెందిన ఆంగోతు రవికుమార్‌ను ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు బిఆర్ఎస్ నేతలు పరామర్శించారు. శనివారం ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవికుమార్‌ను పరామర్శించారు ఈ ఘటనలో ఒక కాలు కోల్పోవడంతో పాటు మరోకాలికి తీవ్రగాయం కావడంతో ప్లాస్టిక్ సర్జరీచేసారు. గత నెల రోజులుగా చికిత్స పొందుతున్న రవికుమార్‌ను పరామర్శించిన ఎంపి బాదిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. నామా ట్రస్టు ద్వారా అంగవైకల్య ద్విచక్రవాహనాన్ని అందజేస్తామన్నారు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని వైద్యులను కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర్లు, సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల కిషోర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, జిల్లా నాయకులు బత్తుల శ్రీనివాసరావు, సొసైటీ డైరక్టర్ దేగల ఉపేందర్‌యాదవ్, చీమలపాడు సర్పంచ్ మాలోతు కిషోర్, యర్రబెల్లి రఘు, కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి నష్టపోవద్దు

కామేపల్లి, మే 13 ప్రభాతవార్త:
రైతులు నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి నష్టపోవద్దని కామేపల్లి ఏవో భూక్యా తారాదేవి కోరారు. శనివారం గ్రామాల్లో సిబ్బందితో కలిసి పర్యటించి రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి చైతన్య పరిచారు. రైతులు తప్పనిసరిగా లైసెన్స్ కల్గిన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని , రశీదును విధిగా తీసుకోవాలని కోరారు. విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని విత్తన ప్యాకెట్ల మీద ఉన్న లేబుల్ వివరాలు, తయారీ తేదీ, ముగింపు తేదీ, ల్యాబ్ నెంబర్ వివరాలను చూసి కొనుగోలు చేసుకోవాని కోరారు. అడ్వాన్స్ బుకింగ్‌ల కోసమని గ్రామాల్లో తిరుగుతూ ప్రలోభాలకు గురి చేసే అపరిచిత వ్యక్తుల నుంచి ఎటువంటి విత్తనాలను కొనుగోలు చేయరాదని, మిరప విత్తనాలలో వైరస్‌ను తట్టుకునే రకాలు 3సంవత్సరాల పంట కాలం ఉన్న రకాలకు ఏలాంటి శాస్త్రీయ ఆధారాలు లేనందున అవి అమ్మే వారిపట్ల తగిన జాగ్రత్తలను పాటించాలని, బీటీ-3 హెర్బిసైట్ టోలరెంట్ పత్తి విత్తనాలను అపరిచిత వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి మోసపోవద్దని అన్నారు. అలాంటివి సాగుచేయడం కూడా నేరమన్నారు.

# విధుల్లో చేరిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

**తల్లాడ, మే 13, ప్రభాతవార్త**

గత 15 రోజుల నుండి శాంతియుతంగా తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెను విరమించుకుని శనివారం 22 మంది కార్యదర్శులు విధుల్లో చేరారు. ఈ మేరకు ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డికి కార్యదర్శులు విధుల్లో చేరుతున్నట్లు రాత పూర్వకంగా అందజేశారు. ప్రభుత్వం శనివారం మధ్యాహ్నం వరకు విధుల్లో చేరకుంటే తొలగిస్తామని వారి స్థానంలో ఫీల్డ్ అసిస్టెంట్లను నియమిస్తామని ఆదేశాలు జారీచేసి, జూనియర్ పంచాయితీ కార్యదర్శులను ప్రభుత్వం బ్లాక్ మెయిల్ చేయటంతో గత్యంతరం లేని స్థితిలో పంచాయితీ కార్యదర్శులు విధుల్లో చేరారు. ఏది ఏమైనా నిరుద్యోగుల పట్ల కేసీఆర్ ప్రభుత్వం అహంతో వ్యవహరిస్తూ ఉద్యోగాల జీవితాలతో ఆటలాడుతుందని చరిత్రలో ఇంత కంటే ఎక్కువ అహంభావంతో వ్యవహరించిన ప్రభుత్వాలకు చరమగీతం పాడిన సంఘటనలను ఉద్యోగ సంఘాలు గుర్తు చేస్తున్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు, మే 13, ప్రభాతవార్త**

కల్లూరు పట్టణంలోని పుల్లయ్య బంజర్ రోడ్డుకు చెందిన నాణెంకల రవి, వెంకటేశ్వరరావు కుటుంబంలో వివాహ వేడుక డిఎన్‌పి కన్వెన్షన్‌లో జరగగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే చంద్రుపట్ల గ్రామానికి చెందిన పోట్రు రామారావు, పద్మావతి దంపతుల కుమారుడు నరేష్ వివాహ వేడుకలో ఎమ్మెల్యే సండ్ర పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రై.స.స. మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, కొర్లగూడెం సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వరరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, చంద్రుపట్ల సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, నాయకులు జక్కంపూడి కిషోర్, రాచమళ్ళ నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు అజ్మీర జమలయ్య, నాయకులు సిహెచ్. కిరణ్, బానోత్ కృష్ణ, దార్ల నరసింహారావు, మందపాటి మాధవరెడ్డి, వి. నరసింహారావు, పైళ్ళ విశ్వనాథం, పైళ్ళ రామకృష్ణ, కొమ్మినేని రామారావు, పోట్రు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జోడో యాత్ర ఫలితమే కర్ణాటక విజయం



**సత్తుపల్లి, మే 13, ప్రభాతవార్త:**

ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ఇటీవల దేశంలో చేసినటువంటి జోడో యాత్ర ఫలితమే కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి పెద్ద మెజార్టీ ఇచ్చారని టిపిసిసి ఉపాధ్యక్షులు మాజీ మంత్రి చంద్రశేఖర్ అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 41వ రోజు హాత్ సేహాత్ జోడోయాత్రలో భాగంగా శనివారం కొత్తూరు, కిష్టారం గ్రామాలలో ఆ పార్టీ జెండాలను ఆవిష్కరించి ఇంటింటికీ తిరుగుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని, కేంద్ర రాష్ట్ర వైఫల్యాలపై రూపొందించిన చార్జ్ షీట్‌ను ప్రజలకు అందిస్తూ పై విధంగా మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ సమగ్రత, సమైక్యత కోసం కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సుమారు 4 వేల కి. మీటర్లు సుదీర్ఘ పాద యాత్ర ఫలితమే కర్ణాటకలో కాంగ్రెస్ విజయానికి కారణమని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజలకు సుభిక్షమైన పాలన అందిస్తామని సంభాని అన్నారు. బీజేపి పరిపాలన పై ప్రజలు మత తత్వ పాలనపై ప్రజలు తిరస్కరించారని కర్ణాటకలో మార్పు ప్రారంభమైందని, అదే మార్పు నాలుగు నెలలో తెలంగాణలో జరిగే ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన తీర్పు ఇవ్వనున్నారని ఈ సందర్భంగా సంభాని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శివ వేణు, కొర్రపాటి సాల్మన్ రాజు, ఎస్సీ, ఎస్టీ సెల్ కె. కిరణ్, ఎ. వెంకటేశ్వరరావు, రేజర్ల సర్పంచ్ జక్కుల ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్, కిష్టారం కాంగ్రెస్ నాయకులు దోసపాటి శ్రీనివాసరావు, రామకృష్ణ, పత్తిపాటి కృష్ణ, బొంతు శ్రీనివాసరావు, ఎస్‌కె. ఖాదర్‌బాబు, గంపల వీరభద్రం, జలగం కృష్ణ, ఎండి. ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్ట ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





**సత్తుపల్లి, మే 13, ప్రభాతవార్త:**

పట్టణ పరిధిరలోని ఎన్టీఆర్ నగర్ సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ మెట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో కమిటీ బాధ్యులు మాధురి మధు ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు పార్టీ నాయకుల చల్లగుళ్ల నర్సింహారావులు హాజరు కాగా, దేవస్థానం కమిటీ బాధ్యులు మాధురి మధు ఆధ్వర్యంలో వారికి సాధర స్వాగతం పలికారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

**సత్తుపల్లిలో హనుమాన్ శోభా యాత్ర :**

సత్తుపల్లి పట్టణంలోని హనుమాన్ జయంతి సందర్భంగా పలువురు హనుమాన్ శోభా యాత్ర లో జై శ్రీ రామ్, జై జై శ్రీ రామ్ అంటూ వివిధ వేష దారణలతో శోభాయాత్రలో పాల్గొనగా, హనుమాన్ దీక్షా పరులతో నిలువెత్తు హనుమాన్ జెండాలతో ప్రత్యేక వాహనాలపై తెలంగాణ సంస్కృతికి చిహ్నంగా జై హనుమాన్ నిలువెత్తు హనుమంతుని చిత్రాలతో, రాముని వేష దారణలో ఈ శోభా యాత్ర మెట్ట ఆంజనేయ స్వామి దేవాలయం వరకు కొనసాగింది. ఎమ్మెల్యే సండ్ర ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, జెడ్పిటీసీ కూసంపూడి రామారావు, సత్తుపల్లి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, కూరపాటి నాని, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చందమామ హాస్పిటల్ ప్రారంభం



**సత్తుపల్లి, మే 13, ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలోగల పాత సెంటర్ సమీపంలో యుపిఎస్ రోడ్డులో డాక్టర్ జి. రమ్య ఏర్పాటు చేసినటువంటి చందమామ హాస్పిటల్‌ను శనివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. గుళ్లపల్లి రమ్య ఎంబిబిఎస్; ఎంఎస్ చేసి ప్రజలకు వైద్య సేవలందించాలని ముందుకు వచ్చినందుకు ఆమెను ఎమ్మెల్యే సండ్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, జెడ్పిటీసీ కూసంపూడి రామారావు, సత్తుపల్లి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, కూరపాటి నాని, పుల్లారెడ్డి పాల్గొన్నారు.




## తల్లాడలో కాంగ్రెస్ సంబరాలు



**తల్లాడ, మే 13, ప్రభాతవార్త**

కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును పురస్కరించుకుని మాజీ మంత్రి, టిపిసిసి ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్ అధ్యక్షతన శనివారం తల్లాడ రింగ్ సెంటర్ నందు హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గుల రఘుపతిరెడ్డి, కటికి కిరణ్‌కుమార్, ఎర్రి కృష్ణారావు, తాళ్ళ వెంకటేశ్వర్లు, రవీంద్ర, గొల్లగూడెం, గుండ్ల వెంకటేశ్వర్లు, కొసూరు వెంకటరత్నం, కటికి నరసింహారావు, కృష్ణార్జున, ముజాహర్ పాషా, కంచపోగు వెంకటేశ్వర్లు, దమ్మాలపాటి చంద్రరావు, షేక్ జమాల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మాజీ ఎంపి పొంగులేటి పర్యటన



**తల్లాడ, మే 13, ప్రభాతవార్త**

ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం మండల పరిధిలోని అన్నారుగూడెంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సుంకర మురళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇటీవల వివాహం చేసుకున్న పుట్ట రాము - భార్గవి నూతన దంపతులను ఆశీర్వదించి, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తుళ్ళూరు బ్రహ్మయ్య, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు, గోవిందు నరసింహారావు, గోవిందు సురేష్, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకూబ్‌పాషా తదితరులున్నారు.

## పుల్లయ్య బంజర్‌లో కాంగ్రెస్ సంబరాలు



**కల్లూరు, మే 13, ప్రభాతవార్త**

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అత్యధిక మెజార్టీ సాధించి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుండటంతో రేవంత్‌రెడ్డి, మానవతారాయ్ ఆదేశాల మేరకు పుల్లయ్య బంజర గ్రామ శివాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు టపాసులు కాలుస్తూ, అభినందించుకుంటూ జై జైలు పలుకుతూ మిఠాయిలు పంచుతూ హర్షం వ్యక్తం అదే విధంగా భారతదేశంలో కొన్ని రాష్ట్రాల్లో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల కృష్ణయ్య, మాడిశెట్టి రామారావు, శివలీల రామకృష్ణ, గురవయ్య, మల్లేశ్వరరావు, యుగంధర్, కోలా లక్ష్మయ్య, అబ్బూరి వెంకటేశ్వరరావు, కృష్ణంశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు పొంగులేటి అభయహస్తం : చావా



*తిరుమలాయపాలెం, మే 13, (ప్రభాతవార్త) :*
ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 29న మెగా మేళా ఉంటుందని కిమ్స్ డైరెక్టర్ పొంగులేటి వీర అభిమాని చావా శివరామకృష్ణ శనివారం పేర్కొన్నారు. మండల కేంద్రంలో జాబ్ మేళాకి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఇటీవల జరిగిన పలు ఆత్మీయ సమ్మేళనాల వేదికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ప్రయత్నంలో నిరుద్యోగులందరినీ ఉద్యోగార్థులను చేసేందుకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నడుం బిగించారన్నారు. ఈ నెల 29న జాబ్ మేళాను పొంగులేటి ఆధ్వర్యంలో వందకు పైగా కంపెనీల ద్వారా జిల్లాలోని 10వేల మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించేందుకు జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో ఈ మేళా 29న ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు జరుగుతుందన్నారు. 7వ తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ వరకు చదువుకున్న వారందరికి వారి అర్హత ప్రతిభను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నట్లు వివరించారు. ట్రాన్స్ జెండర్లు, చెవిటి, మూగ, దివ్యాంగులకు కూడా అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9642333667, 9642333668 నెంబర్లలో సంప్రదించాలన్నారు. హెచ్‌టిటిపిఎస్:// ఎస్ఇఇఎస్ఎఎస్ ఎస్ఎస్ ఎఐఎస్‌వైఎం.సిఓఎం/హెచ్‌వివిం-పేజీ అనే వెబ్ సైట్‌లో లాగిన్ అయి అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు



*నేలకొండపల్లి, మే 13 (ప్రభాతవార్త):*
కర్నాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం రాత్రి పిఎస్ఆర్ సెంటర్ నందు భాణాసంచా కాల్చుతూ విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పరస్పరం వారు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, బోదులబండ ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, నేలకొండపల్లి ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, మండల కాంగ్రెస్ నాయకులు జంగం లక్ష్మీనారాయణ, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కందిమళ్ళ హరిబాబు, ఎస్.కె.హుస్సేన్, గోపి ఉపేందరరావు, కుక్కల నరేష్, మామిడి కృష్ణ, రామకృష్ణ, భూక్య రవి, సిద్దిల ఉపేందర్ పాల్గొన్నారు.

## సమ్మె వీడి విధుల్లో చేరిన జేపీఎస్‌లు



*కామేపల్లి, మే 13 (ప్రభాతవార్త) :*
మండలంలో పనిచేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సమ్మె వీడి శనివారం విధుల్లో చేరారు.ప్రభుత్వం తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ గత నెల 28నుండి నిరవధిక దీక్షలు నిర్వహిస్తున్నారు.15రోజులుగా కొనసాగిస్తున్న దీక్షలను ప్రభుత్వ ఆదేశాల మేరకు గత్యంతరం లేక వీడి విధుల్లో చేరారు.విధుల్లో చేరిన వారిలో 20మంది జేపీఎస్‌లు, 3గురు ఓపీఎస్‌లు మొత్తం 23మంది ఉన్నారు.జేపీఎస్‌లు జాయినింగ్ రిపోర్టును ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో కుదుముల విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో జీవీఎస్ లు ప్రభాతవార్తకు తెలిపారు.దీంతో జాయిన్ అయిన వారి వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపించడం జరిగిందని వారు తెలిపారు.

## ఘనంగా వివాహ వేడుక



*ఖమ్మం (రూరల్), మే 13, (ప్రభాతవార్త) :*
ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామంలో మొగిలిశెట్టి వీరయ్య కుమారుని వివాహ వేడుకకు హాజరైన నూతన దంపతులు హరీష్ రజితలను పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఆశీర్వదించారు.

## దక్షిణాదిలో మత రాజకీయాలు చెల్లవు: డా॥ మద్ది

*ఖమ్మం (రూరల్), మే 13, (ప్రభాతవార్త) :*



కర్ణాటక ఎన్నికల ఫలితాలు మతతత్వ బీజేపీ పార్టీకి చెంప పెట్టులాంటివని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా॥ మద్ది శ్రీనివాస్‌రెడ్డి శనివారం పేర్కొన్నారు. దక్షిణాదిలో మత రాజకీయాలు నడవవని రుజువయిందని, బీజేపీ కుట్రలను కన్నడిగులు తిప్పి కొట్టారని, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ఫలితమేనని, తెలంగాణలో అధికారంలోకి వచ్చేది. కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న తెలంగాణ, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, చత్తీష్‌ఘడ్‌లలో కూడా ఫలితాలు కాంగ్రెస్‌కి అనుకూలంగా ఉంటాయన్నారు. కర్ణాటకలో జెడిఎస్‌కు మద్దతు తెలిపిన బీఆర్ఎస్ అధినాయకత్వం ఎన్నికల ఫలితాలు చూసి, బిత్తర పోయిందన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి తుమ్మల



*నేలకొండపల్లి, మే 13 (ప్రభాతవార్త):*
అప్పలనర్సింహపురం గ్రామంకు చెందిన మాజీ సర్పంచ్ యలగాల పద్మ,భూషయ్య దంపతుల కుమారుడి వివాహ వేడుకలకు శనివారం హాజరైన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన వధూవరులు యలగాల సాయినవీన్, వీరకుమారిలను ఆశీర్వదించారు. అలాగే, రాజారామ్‌పేట గ్రామంలో అనారోగ్యంతో ఉన్న కొండా నారాయణను, పిఏసిఎస్ చైర్మన్ పగిడిపత్తి శ్రీనులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల బిఆర్ఎస్ నాయకులు సాధు రమేష్‌రెడ్డి, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, జూకూరి గోపాలరావు, జొన్నలగడ్డ రవి, మైసా శంకర్, కడియాల శ్రీనివాసరావు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కొమ్మూరి నరేష్, ముత్తినేని వీరయ్య, కడియాల నరేష్, వాకదాని నాగేశ్వరరావు, కళ్ళెం కృష్ణారెడ్డి, గుడిపాటి ముక్కంటి, కొమ్మూరి ప్రసాదు, ఇస్లావత్ బాలాజీ, ఎర్రబోయిన నర్సయ్య పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం అందుతుంది

*నేలకొండపల్లి, మే 13 (ప్రభాతవార్త):*
ఇటీవల అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన అర్హులైన రైతులు అందరికి పంట నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారిణి కే.అరుణ వెల్లడించారు. నష్టపరిహారం నివేదికను ఉన్నతాధికారులకు అందచేసినట్లు చెప్పారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి నిత్యం తాను రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుంటున్నట్లు చెప్పారు. అన్ని ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించినట్లుచెప్పారు. ఎరువుల దుకాణాదారులు అధిక ధరలకు విక్రయిస్తే ఫిర్యాదు చేయాలని చెప్పారు. రైతులు పంటలు వేసే సమయంలో ఏయే పంటలు వేయాలి, ఏవిధమైన మందులు పిచికారీ చేయాలి అనే అంశాలను రైతులకు వివరిస్తామన్నారు. విత్తనాలు, ఎరువుల, పురుగు మందుల దుకాణాలను విధిగా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. ఎరువుల దుకాణాల యజమానుల నుంచి వ్యవసాయశాఖ అధికారులు వసూళ్ళు చేస్తున్నారనే ఆరోపణలలో ఏమాత్రం వాస్తవం లేదని, ప్రతి నిత్యం మండల వ్యవసాయశాఖ కార్యాలయం ప్రభుత్వ నిభందనల ప్రకారం తెరిచే ఉంటుందని, ఏమైనా సమస్యలు ఉంటే రైతులు నేరుగా మండల వ్యవసాయశాఖ అధికారిణిని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇవోలు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన కందాళ



*నేలకొండపల్లి, మే 13 (ప్రభాతవార్త):*
అప్పలనర్సింహపురం గ్రామంకు చెందిన మాజీ సర్పంచ్ యలగాల పద్మ,భూషయ్య దంపతుల కుమారుడి వివాహ వేడుకలకు శనివారం హాజరైన శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి నూతన వధూవరులు యలగాల సాయినవీన్, వీరకుమారిలను ఆశీర్వదించారు. అలాగే, మంగాపురంతండా కు చెందిన మాజీ ఎంపిటిసి మెంబర్ గెల్లా శ్రీనివాసరావు,కమల దంపతుల కుమార్తె వివాహంను పురస్కరించుకుని నూతన వధూవరులు బిందు,రాజేష్ లను ఆయన ఆశీర్వదించారు. అనంతరం, శీలం వెంకటేశ్వర్లు కుమారుడు రాజేంద్రప్రసాదు పెళ్ళి వేడుకలను పురస్కరించుకుని వరుడుని ఆయన ఆశీర్వదించారు. అప్పలనర్సింహపురం గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు గ్రామంలోని రామాలయం అభివృద్ది కొరకు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి రూ.లక్ష నగదును విరాళంగా అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మంగాపురంతండా గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్, నాచేపల్లి గ్రామ సర్పంచ్ మండడి రాజేష్, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, అనగాని నర్సింహరావు, నంబూరి సత్యనారాయణ, కోటి శ్రీనివాసరావు, గారపాటి నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ వేడుకలు



*నేలకొండపల్లి, మే 13 (ప్రభాతవార్త):*
కర్నాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిచి విజయదుందుబిని మ్రోగించడంతో శనివారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భాణాసంచాకాల్చి విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు ఆనందోత్సాలతో స్వీట్లు పంపిణీ చేసారు. బిజెపి పార్టీ ప్రభుత్వాలకు కాలం చెల్లిందని ఆయన చెప్పారు. రాబోయే రోజులలో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన చెప్పారు. కాంగ్రెస్ శ్రేణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, నేలకొండపల్లి-2 ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, దోసపాటి చంద్రశేఖర్, జెర్రిపోతుల సత్యనారాయణ, రాయపూడి నారాయణరావు, రేగూరి హనుమంతరావు, జంగం లక్ష్మీనారాయణ, యండ్రాతి రిషికేష్ , చిట్లా సైదిరెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## దంపతులకు కందాళ ఆశీర్వాదం

*ఖమ్మం (రూరల్) మే 13, (ప్రభాతవార్త) :*



ఖమ్మం పట్టణం వీవీసీ ఫంక్షన్ హాల్‌లో దొంతు గాని వెంకటేశ్వర్లు కుమారుడి వివాహం వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి నూతన వధూవరులు గౌతమ్ వసుందరలను ఆశీర్వదించారు.

# హెల్త్ డైరెక్టర్ సుడిగాలి పర్యటన

**- బాధిత కుటుంబాలకు పరామర్శలు**



**కొత్తగూడెం, మే 13 – ప్రభాతవార్త:**
నియోజకవర్గంలో రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు శనివారం విస్తృతంగా పర్యటించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం సుజాతనగర్ మండలంలో పర్యటించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం జలూరుపాడులో ఇన్యూస్ రిపోర్టర్ పుల్లారావును పరామర్శించారు. మార్గమధ్యలో మాచినేనిపేట గ్రామం సమీపంలో బైక్ను ఆవు ఢీకొన్ని తీవ్ర గాయాలపాలైన క్షతగాత్రులను ఆయమన పరామర్శించి తన వాహనంలో ఆస్పత్రికి తరలించారు. సంబంధిత సూపరింటెండెంట్కు సమాచారం ఇచ్చి నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిందిగా సూచించారు. అనంతరం రుద్రంపూర్ పంచాయతీలోని కూశం మల్లేష్ కుటుంబాన్ని, ఎంపీటీసీ రుక్మిణి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పాల్వంచ కరకవాగు గ్రామంలో పెద్దమ్మతల్లి విగ్రహావిష్కరణలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.






# డీడీలు తీసి పది నెలలైనా గొర్రెలు ఎక్కడ

## మేకల మల్లిబాబు యాదవ్

**ఖమ్మం, ప్రభాతవార్త**
రెండవ విడత గొర్రెల కోసం కురుమ యాదవులు జిల్లా వ్యాప్తంగా అధికారుల ఆదేశాల మేరకు 10 వేల మందికి పైగా లబ్ధిదారులు అధిక వడ్డీలకు తెచ్చి డీడీలు తీశారని, గొర్రెల కొరకు ఎదురుచూస్తున్నారని, అసలు గొర్రెలు వస్తాయో లేదో అని నిరాశ పడుతున్నారని, డీడీలు తీసిన వారికి వెంటనే గొర్రెలు మంజూరు చేయాలని జిల్లా గొర్రెల పెంపకందారుల అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ మొదటి విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం దాదాపు ఆరు సంవత్సరాలు పట్టిందని, రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం ఇంకా ఎంత కాలం పడుతుందోనని, గత సంవత్సరం ఉగాదికిస్తారని మళ్లీ దసరాకు ఇస్తారని నాయకులు, ఇదిగో తోక అంటే అదిగో పులి అని ఎన్నికల కొరకు కురుమ యాదవులను మభ్యపెడుతున్నారని అన్నారు. ఒక వేళ ప్రభుత్వం మారితే మాకు గొర్రెలు రాకుండా కట్టిన డీడీలు పోతాయోమోనని ఆందోళన చెందుతున్నారని తెలిపారు. డీడీలు కట్టించడం ఎన్నికల స్టంట్లాగా ఉందని మల్లిబాబు యాదవ్ అన్నారు. గతంలో గొర్రెల పంపిణీకార్యక్రమంలో జరిగిన అవకతవకల దృష్టిపెట్టుకొని మునుగోడు మాదిరిగా గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయాలని, కార్పొరేషన్ పరిధిలోని కురుమ యాదవులకు పాడి గేదెలను మంజూరు చేయాలని, దళితబంధు మాదిరిగా కురుమ యాదవ బంధ్ ఏర్పాటు చేసి రూ. 10 లక్షలను కేటాయించాలని, గతంలో ఇచ్చిన హామీల మేరకు గొర్రెలకు వెంటనే షెడ్లు ఏర్పాటు చేయాలని, గొర్ల కాపర్లకు ప్రమాదం జరిగితే పది లక్షల ఇన్సూరెన్స్, 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి రూ. 3వేల పెన్షన్ ఇవ్వాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి సంఘం సభ్యత్వం కల్పించాలని, నిరుపేద యాదవులకు డబుల్ బెడ్రూమ్లు ఇవ్వాలన్నారు. ఖమ్మంలో ఉన్న చేపల మార్కెట్ను స్లాట్ హౌస్గా యాదవులకు కల్పించాలని మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ పల్లెబోయిన శ్రీనివాసరావు, కార్యదర్శి బూడే భద్రయ్య, నూకల వెంకన్న, ముత్తెబోయిన రామ్మూర్తి, ప్రెసిడెంట్ దొంతెబోయిన ఉపేందర్, బట్ట కోటేశ్వరరావు, మందా నాగేశ్వరరావు, బండారి ప్రభాకర్, మేడుదుల్ల మల్లేష్, జోనెపోయిన పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామభక్తిని చాటుకున్న ప్రముఖ సినీ హీరో ప్రభాస్

**నిత్యాన్నదాన పథకానికి రూ.10లక్షలు వితరణ**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



ప్రముఖ సినీ హీరో ప్రభాస్ తన రామ భక్తిని చాటుకున్నారు. శనివారం తన ఆత్మీయ బంధువు ద్వారా భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రూ.10 లక్షలు చెక్కును దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికి సమర్పించారు. ముందుగా ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు, అధికారులు దేవస్థాన మర్యాదలతో ప్రభాస్ బంధువుకు ఘన స్వాగతం పలికారు. శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి శాలువాతో ఘనంగా సత్కరించి భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి మెమెంటోను బహూకరించారు.

# సమ్మర్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవడం సంతోషంగా ఉంది : కలెక్టర్

**కొత్తగూడెం స్పోర్ట్స్, మే 13 – ప్రభాతవార్త:**
సమ్మర్ క్యాంపులకు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడం పట్ల కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యాన్ని సాధించాలని వేసవి సెలవుల్లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులు నిర్వహించాలని ఆలోచన చేసినట్లు చెప్పారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో సమ్మర్ క్యాంపులు నిర్వహించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ క్యాంపులకు హాజరయ్యే విద్యార్థులు వారికి ఆసక్తి ఉన్న క్రీడల్లో నైపుణ్యాలను సాధించేందుకు అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయుల సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఉదయం 6 నుంచి 8 గంటలు, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు ఈ శిక్షణ ఇవ్వాలని అన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఫుట్బాల్, బాస్కెట్బాల్తో పాటు అథ్లెటిక్సనలలో నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులు పర్యవేక్షణలో విద్యార్థులు ఆటల్లో శిక్షణ పొందుతున్నారని అన్నారు. వేసవి సెలవులు ముగిసే వరకు నిర్వహించనేన్న ఈ శిక్షణ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



# కేసిఆర్ పరిపాలనతోనే గ్రామాల అభివృద్ధి



**-1.6 కోట్లతో సీసీ పనులకు శంకుస్థాపనలు**
**-అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ**
**-ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు**

**సారపాక, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ మండలం సారపాక పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు మరియు బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ద్విచక్రవాహనం విస్తృతంగా పర్యటించి గణేష్ కాలనీ, మేడే కాలనీ, ముత్యాలమ్మపేట, సుందరయ్యనగర్, కండక్టర్స్ కాలనీ, బొగ్గుచూర ఏరియా, గాంధీనగర్, రాజీవ్నగర్, భాస్కర్నగర్, విజయనగర్, పాలకేంద్రం, బసవ క్యాంపు ఏరియాలలో సుమారు రూ.1.6 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, పలువురు అధికారులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసిఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో అనతికాలంలోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధించి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాత సీఎం కేసిఆర్ సారథ్యంలో విద్య, వైద్యం వ్యవసాయం మౌలిక వసతుల సంక్షేమ రంగాలలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాత సీఎం కేసిఆర్ సారథ్యంలో విద్య, వైద్యం, వ్యవసాయం మౌలిక వసతుల సంక్షేమ రంగాలలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామాలలో ఒకప్పుడు మట్టి రోడ్లు ఉండేవి కానీ ఇప్పుడు ప్రతి గల్లీకి సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణం వేస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి పల్లెల స్వరూపాన్ని పూర్తిగా మార్చేనందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని, పల్లెల్లో ప్రగతికి కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేశారన్నారు. పల్లెలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ప్రజలు సంతోషంగా జీవించాలనేదే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కేసిఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రతి కుటుంబం అండగా నిలవాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పినపాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో తీసుకుపోతున్నామన్నారు. సీఎం కేసిఆర్ మంత్రి కేటీఆర్ నేతృత్వంలో అడిగిన వెంటనే కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తున్నారని ఆయన గుర్తుచేశారు. అనంతరం బ్రిలియంట్ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముత్యాలమ్మ, మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ బి.శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, యువజన విభాగం నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫ్లూట్ ఫెస్టివల్ ఆహ్వానపత్రం ఆవిష్కరించిన డా.ఎస్.ఎస్.కాంతారావు

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:**
భద్రాచలంలో ఫ్లూట్ ఫెస్టివల్(పిల్లనగ్రోవి ఉత్సవం)కు సంబంధించిన ఆహ్వానపత్రం డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు,భూపతిరావు మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వాహకుడు ఫ్లూటిస్ట్ తూతిక ప్రకాష్ మాట్లాడుతూ.. జూన్ నెల 2వ తారీఖున భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్స్లో జరిగే ఫ్లూట్ ఫెస్టివల్ కార్యక్రమంకు భద్రాచల ప్రజలు సంగీత కళాకారులు, ఫ్లూట్ కళాకారులు, తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చే ఫ్లూట్ కళాకారులు హాజరై వారు వినిపించే పిల్లనేగ్రోవి వేణుగానాన్ని విని ఆనందించి వలసినదిగా కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దేగల చందర్రావు, సహాయ కార్యదర్శి అరసనపల్లి ప్రణయ్రావు, కోశాధికారులు పేరాల సంతోష్రావు, దాసరి శుభోద్, రితిన్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి ప్రేమ మరువలేనిది.. నేడు మదర్స్ డే

**టేకులపల్లి, ప్రభాతవార్త**



నేడు మదర్స్ డేను పురస్కరించుకుని.. తాను పునర్జన్మ ఎత్తి జన్మనిస్తుంది అమ్మ.. తాను త్యాగమై బిడ్డకు విజయగీతం అందిస్తుంది అమ్మ. మనం భూమి మీదకు వచ్చిన తర్వాత తొలి ఆత్మీయ స్పర్శ అమ్మదే. తొలి ప్రేమాలాపన అమ్మదే.. మనం తొలిసారి తీసుకునే ఆహారం అమ్మ ప్రసాదించినదే. జననీ జన్మ భూమిశ్య స్వర్గాదపీ గరీయసీ. అమ్మ రుణం జన్మజన్మలకు తీర్చుకోలేనిది. అమ్మ పాలనలోనే మనం నిజమైన మనుషులుగా సమాజంలో సుస్థిర స్థానం సంపాదించుకోగలుగుతాం. ఈ యుగంలో అమ్మకు దూరంగా బతుకుతున్నారు. అది ఒక రకంగా శాపంగా అని చెప్పాలి. అమ్మ పలికేందుకు రెండు అక్షరాలు. వాటి వెనుక వర్ణణకు అందని అర్థం ఉంది. అమ్మ ఆత్మీయతకు, అనురాగానికి, త్యాగానికి చిరునామా.. అమ్మా అనే ఆ పిలుపులోనే తీయదనం ఉంది. బుడిబుడి అడుగుల నుంచే మన నడతను భవిష్యత్ను నిర్ణయిస్తుంది. అమ్మ మనకు కమ్మనైన జీవితాన్ని ప్రసాదించే దేవత. విశ్వరంలో స్వచ్ఛమైన ప్రేమ. అలాంటి అమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే.